




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 7-6-2025 పేజీలు: 16




# కమిషనర్ చుట్టూ కౌన్సిల్

## వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం





- జీరో అవర్ కోసం పట్టు.. రెండు గంటలు నిర్వహణ
- ఐదు నెలలుగా కమిషనర్‌ను నియమించకపోవడంపై సభ్యులు ఆగ్రహం
- ప్లకార్డులతో నిరసన తెలిపిన వైసీపీ కార్పొరేటర్లు
- ప్రభుత్వం వద్ద ఐఏఎస్‌లు లేరా? అంటూ నినాదాలు
- 27 అంశాలతో ప్రధాన అజెండా, 6 అంశాలతో టెబుల్ అజెండాపై చర్చ
- వీటిలో 28 అంశాలకు ఆమోదం.. ఐదు అంశాలు వాయిదా

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

మేయర్ పీఠం కూటమి సొంతమైన తర్వాత తొలిసారి జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా జరిగింది. సమావేశం ప్రారంభం నుంచి చివరి వరకు కమిషనర్ నియామకం చుట్టూనే చర్చ సాగింది. ఐదు నెలలుగా కమిషనర్‌ను నియమించకపోవడం పట్ల సభ్యులు ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వం వద్ద ఐఏఎస్‌లు లేరా? అంటూ చురకలంటించారు. శుక్రవారం ఉదయం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో మేయర్ పీలా శ్రీనివాస్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. 10 నిమిషాలు ఆలస్యంగా సభ్యులు హాజరయ్యారు.

**కమిషనర్ నియమించాలని ప్లకార్డుల ప్రదర్శన**

కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన (తరువాయి 7వ పేజీలో)

### బియ్యం బకాసురులపై

# అధికారులు ఉక్కుపాదం







తేది: 4-6-2025 బుధవారం 'సూర్య' పత్రికలో ప్రచురితమైన 'పేదల బియ్యాన్ని బుక్కేస్తున్న మాఫీయాలు' న్యూస్

- ఆనందపురం, పెద్దిపాలెం రైస్ మిల్లర్‌పై అధికారుల ఆకస్మిక తనిఖీలు
- సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన అధికారులు
- భీమిలీ ఆర్డీవో సంగీత్ మధుర్ ఆధ్వర్యంలో సోదాలు
- అక్రమంగా దొరికిన టన్నుల కొలది పేదోడి బియ్యం
- 1,89,167 కిలోల పీడీఎస్ బియ్యం సీజ్
- బుక్కేసిన నిందితులపై 48 (6)ఏ చట్టం కింద కేసు నమోదు..!!
- ఇంకా కొన్ని రైస్ మిల్లర్ల పై అధికారుల సవతి ప్రేమ..!
- చౌక దుకాణాల నుండే దారి మళ్లింపు!!

2వ పేజీలో

### 'మహా నగరం'గా

# విశాఖపట్నం



2వ పేజీలో

- మరో ముంబైలా విశాఖను తీర్చిదిద్దేలా ప్రణాళికల అమలు
- 8 జిల్లాలతో విశాఖ ఎకనమిక్ రీజియన్
- మూలపేట-కాకినాడ మధ్య బీచ్ రహదారి అభివృద్ధి
- వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని సీఎం ఆదేశం
- నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

# శిశుసేవలకు నూతన వేదిక

### ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**శ్రీకాకుళం, జూన్ 6, మేజర్ న్యూస్:** నగరంలోని శిశుగృహం, బాలసదనంలో ఏర్పాటు చేసిన క్రేడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్, సిక్‌రూమ్, రెండు పోషణ వాటికలు, మరమ్మతుల అనంతరం పూర్తయిన సుందరీకరణ పనులను కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్, మహిళా, (తరువాయి 2వ పేజీలో)

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు

# అడ్డుకట్ట : సీపీ శంఖబ్రత బాగ్చి




**మేజర్ న్యూస్, క్రైం బ్యూరో:** అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డకట్టు వేయడమే ప్రధాన లక్ష్యమని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు.ఇన్ ఆర్బిట్ మాల్స్ యాజమాన్యం (సి.ఎస్.ఆర్) కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా విశాఖ నగర పోలీసు శాఖకు అధునాతనమైన ఒక డ్రోన్ ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి చేతుల మీదుగా నగర పోలీసు శాఖకు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ మాట్లాడుతూ ఇన్ ఆర్బిట్ మాల్స్ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు (తరువాయి 2వ పేజీలో)

# 'మహా నగరం'గా విశాఖపట్నం



**విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్:** గ్రేటర్ విశాఖ నగరం త్వరలో మహానగరంగా ఆవిర్భవించబోతోంది. విశాఖ చుట్టుపక్కల ఉన్న ఎనిమిది జిల్లాలను కలుపుకొని మహానగరంగా రూపాంతరం చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నీతి ఆయోగ్ సీఈవో తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం జరిగిన భేటీలో విశాఖ అభివృద్ధిపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. 8 జిల్లాలతో విశాఖ ఎకడమిక్ రీజియన్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఇది ఆంధ్రప్రదేశ్ కు ఆంధ్రప్రదేశ్‌కు గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. 2032 నాటికి 120 బిలియన్ డాలర్ల సంపద సృష్టి ఈ రీజియన్ నుంచి జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వచ్చే ఏడేళ్లలో విశాఖను మరో ముంబై నగరంలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏఎస్ఆర్, మన్యం జిల్లాల పరిధిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగేలా ప్రాజెక్టులు నెలకొల్పాలన్నారు. 8 జిల్లాల్లో వివిధ ప్రాజెక్టుల కోసం లక్ష ఎకరాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. 36 వేల చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం, 15.5 మిలియన్ జనాభా కలిగివున్న విశాఖ రీజియన్‌లో ప్రస్తుతం 49 బిలియన్ డాలర్ల జీడీడీపీ నమోదవుతోందని, 2032 నాటికి 20 నుంచి 24 లక్షల మేర ఉద్యోగాలు పెరిగేందుకు అవకాశం ఉండటంతో ఈ ప్రాంతం రాష్ట్ర పురోగతిలో కీలకం కానుందన్నారు. విశాఖ రీజియన్ పరిధిలో 6 పోర్టులు, 7 మాన్యుఫాక్చరింగ్ నోడ్లు, 17 మేజర్ వ్యవసాయ క్షేత్రాలు, 6 సర్వీస్ హబ్స్, 12 పర్యాటక హబ్స్‌తో విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. దీనిపై నీతి ఆయోగ్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. పోర్టు, ఐటీ, వ్యవసాయం, పర్యాటకం, హెల్త్ కేర్, పట్టణీకరణ, మౌలికవసతుల కల్పన ఇలా 7 గ్రోత్ డ్రైవర్లుగా రూపొందించిన ప్రణాళికలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం అత్యంత ప్రాధాన్యమైన 41 ప్రాజెక్టులను త్వరితగతిన చేపట్టాల్సి ఉందన్నారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రణాళికలు అమలు చేయగలిగితే వచ్చే 7 ఏళ్లలో 7.5 లక్షల గృహాలు, 10,000 హోటల్ రూములు, 20 వరకు ఇన్నోవేషన్ సెంటర్లు, 10 కాలేజీలు, 7,000 ఆస్పత్రి బెడ్స్, 20,000 హెక్టార్ల పరిధిలో పరిశ్రమలు, 80 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయ సముదాయం, 60 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గోదాములు అదనంగా సమకూరతాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

### బీచ్ రహదారుల నిర్మాణానికి అవకాశాలు

ఇదిలా ఉండగా మూలపేట-విశాఖపట్నం, విశాఖపట్నం-కాకినాడ మధ్య బీచ్ రహదారులు నిర్మించనున్నారు. వీటిని జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తారు. సముద్ర తీరం సంపద నిలయం దానిని మరింత వినియోగించుకునేలా చూడాలని పర్యాటకాన్ని పరిశ్రమగా గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు.

## రూ. 4 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**విశాఖపట్నం, జూన్ 6, మేజర్ న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.4,04,695 చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం అందజేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్న భీమిలి నియోజకవర్గానికి చెందిన ఆరుగురి కుటుంబ సభ్యులకు ఈ సాయాన్ని పంపిణీ చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన ఎర్ర సూర్యనారాయణ భార్య సత్యవతికి రూ.83,137, బంక దివ్యాన్ష కు రూ. 82,272, వడ్డి శ్రీనుకు రూ.73,886, బుగత నారాయణరావుకు రూ.65 వేలు, వాసుపల్లి అభినయ్ కు రూ. 60 వేలు, మీసాల గగన్ దీప్ నాయుడుకు రూ.40,400 చెక్కులను ఇచ్చారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కూటమి నాయకులు గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, మీసాల సత్యనారాయణ, అప్పలరాజు, అచ్యుతరావు, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## అడ్డుకట్ట: సీపీ శంఖబ్రత బాగ్చి

తెలియజేస్తూ సదరు డ్రోన్ లను వినియోగిస్తూ ఒక ప్రక్క క్రైమ్ ప్రివెన్షన్ మరో పక్క క్రైమ్ డిటెక్షన్ రెండూ చేయవచ్చని తెలిపారు. విఐపి బందోబస్తులకు నిఘా పెట్టుటకు వినియోగించవచ్చనీ, నగరంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న డ్రోన్ నిఘాతో పూర్తిగా అరికట్టుటకు వినియోగించవచ్చని వెల్లడించారు.డ్రోన్ యొక్క సైరన్ వినియోగిస్తూ వారిని హెచ్చరించవచ్చని,ఇది నగర పోలీసు శాఖకు గొప్ప ఆస్తి అవుతుందని పేర్కొన్నారు.రాన్నున రోజులలో మరిన్ని డ్రోన్లు నగర పోలీసు శాఖ వినియోగించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మా లక్ష్యం వైజాగ్ లో ప్రతీ అడుగు, అయితే పోలీసు ఉండాలి లేదా డ్రోన్ ఉండాలనీ,ఆ విధముగా ప్రతీ ప్రాంతం నిఘాలో ఉండి అసాంఘిక చర్యలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటుగా ఇన్ ఆర్బిట్ మాల్స్ ప్రతినిధులు యూసఫ్ మియాన్ సయ్యద్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్,నరేంద్ర హెూరే, రామ్ సత్యదేవ్,అకౌంటెంట్ పాల్గొన్నారు.

## శిశు సేవలకు నూతన వేదిక

శిశు అభివృద్ధి శాఖ పీడీ బీ. శాంతిశ్రీ, డీసీపీవో రమణ, మోడల్ ఆఫీసర్ పుణ్యవతి, శిశుగృహ మేనేజర్ నరేష్, ఐసిపీఎస్, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది, దాసునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చిల్డ్రన్ హోమ్‌లో పిల్లలతో ముచ్చటించి, వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. వారితో సన్నిహితంగా మమేకమై వారి అవసరాలు తెలుసుకున్నారు. అనంతరం శిశుగృహ అభివృద్ధికి కృషి చేసిన జిల్లా కలెక్టర్, శాఖాధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు.

### శనివారం జోన్-3,5,8 పరిధిల్లో
## తాగునీటికి అంతరాయం



**విశాఖపట్నం, జూన్ 6, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-3,5,8 పరిధిలలో జూన్ 7వ తేదీన తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ ఇన్చార్జ్ ప్రధాన ఇంజనీర్ కె. వి. ఎన్.రవి శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జి.వి.యం.సి రైవాడ మంచినీటి సరఫరా పథకం ద్వారా నరవ నుండి టి.ఎస్.ఆర్ కు వచ్చు మంచి నీటి సరఫరా జరుగు ప్రధాన పి.డబ్ల్యు.డి పంపుహౌస్ నందు 11 కెవి/ 33 కెవి విధ్యుత్ మరమ్మత్తులు జరుగు నిమిత్తం తేది. 07.06.2025 న (శనివారం) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మంచినీటి సరఫరా నిలిపివేయడమైనదని, ఆ సమయములో ఈ దిగువ తెలిపిన జోన్లలో గల ప్రాంతములకు మంచి నీటి సరఫరా కు అంతరాయము ఏర్పడుతుందని తెలిపారు. జోన్-3 లో గల డాక్టర్స్ కాలనీ, ఎం.ఎం.టి.సి కాలనీ, ఎ.పి.ఎస్.ఇ.బి కాలనీ, అంబేద్కర్ నగర్, పి&టి. కాలనీ, గాంధీ నగర్ ఏరియా, రామకృష్ణా నగర్, శంకర్ మఠం మెయిన్ రోడ్డు, చాకలిపేట, లలితనగర్, చైతన్య నగర్, నక్కవానిపాలెం, క్రాంతి నగర్, ఎన్. హెచ్-16 రోడ్డు, కెఫైన్ లైన్ ఏరియాస్, ఇందిరాగాంధీ బొమ్మ లైన్, 80 అడుగుల రోడ్డు మొదలైన ప్రాంతాలు. జోన్-5 లో గల లక్ష్మీ నారాయణపురం-1,2, లెపర్స్ కాలనీ, కస్తూరి నగర్-1, శాంతి నగర్-1,2, సంజీవయ్య కాలనీ, కప్పరాడ, తిక్కవానిపాలెం, జై ప్రకాష్ నగర్, మహాత్మాగాంధీ నగర్, ఇందిరానగర్ 2 నుండి 5, బాపూజీ నగర్, పెద్దకొత్తూరు, అరుంధతి నగర్, రాంజీ ఎస్టేట్, మాధవధార, మాధవధార వుడా లేఅవుట్, మర్రిపాలెం, మర్రిపాలెం వుడా లేఅవుట్, ఎన్.జి.జి.ఓ'స్ కాలనీ,కంచరపాలెం, కరాసా, గ్రీన్ గార్డెన్స్ శివనగర్, జ్యోతినగర్, పార్వతి నగర్, శాంతి నగర్, తుమ్మడిపాలెం, హుస్సేన్ నగర్, ఆర్.పి.పేట మొదలైన ప్రాంతాలు. జోన్-8 లో గల లక్ష్మినగర్- ఎఫ్ బ్లాక్ పార్కు, సి.డి.బ్లాక్ పార్కు, శ్రీనివాసనగర్, ఆర్.ఆర్.వి.పురం రజక కాలనీ మొదలైన ప్రాంతాలలో త్రాగునీటి సరఫరాకు అంతరాయము కలుగునన్నారు. కావున సదరు అంతరాయమునకు ప్రజలు సహకరించవలసినదిగా జీవీఎంసీ కమిషనర్ తరపున కోరడమైనదని జీవీఎంసీ ఇన్చార్జ్ ప్రధాన ఇంజనీర్ కె.వి.ఎన్.రవి తెలియజేశారు.

### బియ్యం బకాసురులపై
# అధికారులు ఉక్కుపాదం



**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

పేదల బియ్యం పక్కదారి పడుతుందని సూర్య దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతూ రైస్ మాఫియా పై ఉక్కు పాదం మోపారు. జిల్లావ్యాప్తంగా ప్రధాన ప్రాంతాలలో గట్టి నిఘా పెంచారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా అధికారులు ప్రతిచోట తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలలో భాగంగా పక్కదారి పడుతున్న పేదల బియ్యాన్ని అడ్డుకున్నారు. సుమారు 1,89,167 కిలోల రేషన్ బియ్యం సీజ్ చేశారు. విశాఖ జిల్లా ఆనందపురం పెద్దిపాలెం లో భారీగా పీడీఎస్ బియ్యాన్ని అధికారులు శుక్రవారం తెల్లవారుజామున సీజ్ చేశారు.ముందస్తు సమాచారం మేరకు భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, ఆనందపురం తహశీల్దార్ శ్యామ్ పెద్దిపాలెంలోని శ్రీబాలాజీ మోడర్న్ రైస్ మిల్,శ్రీసాయి రైస్ అండ్ ఫ్లోర్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. రేషన్ షాపులకు కేటాయించిన 1,89,167 కిలోల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### నామమాత్రపు తనిఖీలు,కొన్ని మిల్లర్లు పై అధికారుల సవతి ప్రేమ..?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకోసం రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుండగా సివిల్ సప్లై అధికారులు, రేషన్ డీలర్లు కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.విజిలెన్స్, రెవెన్యూ,పౌర శాఖ అధికారులు సైతం నామమాత్ర తనిఖీలు నిర్వహిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రతి నెల మొదటి తేదీలోగా సివిల్ సప్లై గోదాముల ద్వారా నిర్దేశిత రేషన్ షాపులకు పీడీఎస్ బియ్యం సరఫరా అవుతుందనే ఆరోపణలుఉన్నాయి. అయితే స్టాక్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతి నెలా 1వ తేదీ నుంచి 21వ తేదీ వరకు లబ్ధిదారుల చౌక దుకాణాల ద్వారా రేషన్ బియ్యం ఇవ్వాల్సి ఉండగా డీలర్లు కొందరు బియ్యం అక్రమ వ్యాపారం చేసే వారితో కుమ్మక్కై రేషన్ షాపుల్లో అక్రమార్కుల సహాయంతో వేలిముద్రలు పొంది ఆటోల ద్వారా తమ అడ్డాకు తరలిస్తున్నారు.

### టన్నుల కొద్దీ ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న బియ్యం..

జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో పీడీఎస్ రైస్ అక్రమ దందా జోరుగా సాగుతోంది. కొన్ని షాపులో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదులు వెల్లిన అధికారులు పట్టించుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది.జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.ప్రతినెల రేషన్ షాపుల నుంచి బియ్యం ప్రైవేట్ వ్యాపార చేతులకు మారుతుంది. కొంతమంది లబ్ధిదారుల తమ తీసుకున్న బియ్యాన్ని రూ.13 వరకు గ్రామాలలో, జిల్లా కేంద్రంలో డీలర్లకి అమ్మేస్తున్న పరిస్థితి. రేషన్ మధ్యవర్తుల ద్వారా రైస్ మిల్లర్లకు, దళారులకు బ్లాక్ మార్కెట్లో తరలిస్తున్నారు. ఇటీవల కాలంలో రేషన్ షాప్ నుంచి నేరుగా రైస్ మిల్లుకు పంపడంతో సీసీఎస్ పోలీసులు నిఘా పెట్టి పట్టుకొని కేసు నమోదు చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని పలు రేషన్ షాప్ డీలర్ కార్డు హోల్డర్ లతో మాట్లాడి వారి నుంచి వేలిముద్రలు వేయించుకొని పంపిణీ చేసినట్లు రిజిస్టర్ చేసి కిలోకు రూ.20 నుంచి 25 చొప్పున బయటి వాళ్లకు అమ్మేస్తున్నారు. కొన్ని కొన్ని సందర్భాల్లో రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా తరలిస్తూ పట్టుబడ్డ దాఖలాలు కూడా అనేకంగా లేకుండా పోలేదు.

### 48(6ఏ) కేసులతో సరి...?

జిల్లాలో పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతున్నా అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో పీడీఎస్ రైస్ ను పట్టుకొని 48(6ఏ ) కేసులతో సరి పెడుతున్నారు!! పీడీఎస్ రైస్ రీసైకిల్, రేషన్ డీలర్లు చేస్తున్న అవకతవకలపై అధికారులు కనీసం నిఘా కూడా పెట్టడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే రైస్ మిల్లర్లకు కొమ్ముకాస్తున్నారని ప్రజలు బాహటంగా విమర్శలు గుప్పిస్తున్న అధికారుల్లో చలనం రావడం లేదు. రేషన్ డీలర్లు సివిల్ సప్లై కార్యాలయానికి వెళ్లి అధికారులతో మంతనాలు చేస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఎన్ని కేసులు పెట్టిన వీళ్లకు పాస్ పోర్టు రెవెన్యూల్ దర్జాగా అవ్వడం తో అక్రమ సంపాదన తో విదేశాలు తిరుగుతూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.విశాఖ పోలీస్ స్పెషల్ బ్రాంచ్ లో ఈ పాస్ పోర్ట్ తంతు నడుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పూర్తీ స్థాయి లో రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తే కొంతమేరకైనా ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా అమలవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు




## సాయిబాబా ఆలయ ప్రాంగణంలో వంట షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ జలాశయం వద్ద గల శ్రీ సాయిబాబా వారి ఆలయంలో ప్రతి గురువారం అన్న సమారాధన కార్యక్రమం స్థానిక భక్తులు సహకారంతో నిర్విరామంగా కొనసాగుతుంది. గ్రామానికి చెందిన పలువురు మహిళలు స్వచ్ఛందంగా ఈ అన్న దాన సేవలో పాల్గొంటున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి పలువురు దాతలు ముందుకు వచ్చి ప్రతి వారం విరాళాలు అందజేస్తున్నారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగించేందుకు వీలుగా వర్షాలకు ఇబ్బంది కలక్కుండా ఉండాలనే ఉద్దేశంతో సాయిబాబా ఆలయ ప్రాంగణంలో దాతల సహాయ సహకారాలతో వంట షెడ్ నిర్మాణం చేపట్టేందుకు పూనుకున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం వంట షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చల్లా లక్ష్మీనాయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నానాజీ, మాజీ సర్పంచ్ చల్లా తాతీయలు, సిద్ధు, కె.అప్పలరాజు,స్థానిక మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగించిన వేసవి శిక్షణ శిబిరాలు



**నర్సీపట్నం, జూన్ 6, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం, శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం సభ ఘనంగా గ్రంథాల అధికారి పి దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా ముగించారు. ఏప్రిల్ 28 న ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరంలో పాఠశాల విద్యార్థులకు కథలు చెప్పుట, కథలు వినిపించుట, కథలు చదివించుటతో పాటు క్విజ్, డ్రాయింగ్, క్రాఫ్ట్, యోగ, వ్యాసరచన, డిబేట్, పుస్తక సమీక్ష, వివిధరకాల ఆటలు వంటి కార్యక్రమాలపై రిసోర్స్ పర్సన్స్ వారిచే శిక్షణ ఇచ్చారు. విద్యార్థులకు "స్వచ్ఛాఆంధ్ర, స్వర్ణఆంధ్ర, విజన్ -2047 పైన వ్యాసరచన పోటీ నిర్వహించారు. గత నెల రోజులుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ అన్ని రంగాల్లోనూ పిల్లలకు మంచి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సీపట్నం మండల విద్యాశాఖధికారి జీడిపల్లి. తలుపులు మాట్లాడుతూ జ్ఞానాన్ని పెంచుకోవాలంటె ప్రతి విద్యార్థి గ్రంథాలయంనకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని, తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎంఈఓ 2 నాగేంద్ర మాట్లాడుతూ పిల్లలు పుస్తకాలు చదవడం వలన ఏది మంచి, ఏదీ చెడు తెలుసుకుంటారని, పిల్లలను పంపిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు ప్రసాద్ శిక్షణ తరగతులలో విద్యార్థులకు అనేక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సభకు విశ్రాంత గ్రంథాలయధికారి జి. మురలీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి. ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, యువత, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతు లతో పాటు, సర్టిఫికెట్స్ అందజేశారు గ్రంథాలయధికారిణి పి. దమయంతి గ్రంథాలయం అభివృద్ధికి చేస్తున్న కృషికి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో 63 మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. వేసవి శిక్షణ శిబిరాలకు సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులకు అధికారులకు నాయకులకు గ్రంథాలయ అధికారిని దమయంతి కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**అచ్యుతాపురం, జూన్ 6, మేజర్‌న్యూస్:** బస్సు ప్రమాదంలో గాయాల పాలైన మహిళా కార్మికులను అచ్చుతాపురం ఆసుపత్రిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము పరామర్శించడం జరిగింది .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు ఏ షిఫ్ట్ బ్రాండెఎక్స్ టు విధులకు హాజరవుతున్న దార్లపూడి, ఎటికోప్పాక, పద్మనాభపేట, పులపర్తి, కృష్ణాపురం గ్రామాలకు చెందిన బ్రాండ్ ఎక్స్ మహిళా కార్మికులు బస్సు స్టీరింగ్ లోపం వలన బస్సు కృష్ణాపురం వద్ద తిరగబడిపోయింది దీంట్లో సుమారు 30 మంది మహిళా కార్మికులు గాయాల పాలయ్యారు వీరిని నలుగురిని అనకాపల్లి తరలించగా మిగతా వారిని అచ్యుతాపురం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు వీరిలో తవ్వ. లక్ష్మి ,పార్వతి, మౌనిక,లక్ష్మి, టి .దుర్గా, సురకట్ల. వెంకటలక్ష్మి, అల్లు.లక్ష్మి తీవ్ర గాయాలు పాలయ్యారు వీటితోపాటు మరి కొంతమందికి గాయాలయ్యాయి వీరికి మెరుగైన వైద్య సేవలు అందించి కోరుకునేంత వరకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా కండిషన్లో ఉంచి బ్రాండ్‌ఎక్స్ కార్మికులకు రక్షణ కల్పించాలని కోరారు.

## మోసయ్యపేట పంచాయితీలో పర్యటించిన ఎమ్మెల్యే



**అచ్యుతాపురం, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలం మేజర్ పంచాయతీ అయినటువంటి మోసయ్యపేట గ్రామంలో ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ గ్రామంలో పర్యటించి రోడ్లు, కాలవలు పరిశీలించడం జరిగింది. అలాగే గ్రామంలో ఉన్న ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్త ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , పరిశుభ్రత పాటించి, గ్రామ అభివృద్ధి కోసం సహకారం చేయాలి అని తెలియజేశారు. దశరథ కాలంలో గ్రామ సమస్యలను పరిశీలించడానికి వచ్చిన మన ఎమ్మెల్యే విజయకుమార్ని చూసి ప్రజల వర్షం వ్యక్తం చేశారు... మా గ్రామానికి వచ్చి పర్యటించినందుకు మరియు గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినందుకు మా గ్రామ ప్రజలు తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.. ఈ కార్యక్రమంలో పుర్రె శ్రీనివాసరావు ఈగల అప్పలనాయుడు, కర్రీ వెంకటరమణ, రేఖ రాజు కిల్లర్ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు



**అనకాపల్లి, జూన్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక జాతీయ రహదారిపై అనకాపల్లి రూరల్ పోలీసులు శుక్రవారం రాత్రి ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. మండలంలోని శంకరం గ్రామం వద్ద స్టేషన్ ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో రూరల్ పోలీసులు నిర్వహించగా ఎటువంటి అనుమానిత రవాణాలను గుర్తించలేదని సాధారణ వాహన తనిఖీలు నిర్వహించామని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. ఈ వాహన తనిఖీల్లో రూరల్ స్టేషన్ సిబ్బంది సాంబాబు, లక్ష్మణ్, సతీష్, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందన...

## ప్రభుత్వ భూమి ఆక్రమణకు అడ్డుకట్ట

- హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమి ఆక్రమణ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం - తహశీల్దార్ విజయ్ కుమార్



**అనకాపల్లి, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని తగరంపూడి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 60 లోని ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన ఒక రాజు జనసేన పార్టీ గ్రామ నాయకుడిగా చెలామణి కావడంతో అల్లుడు బరితెగించి యంత్రాల సహాయంతో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు పూనుకున్న విషయం విధితమే. కాగా పై విషయాన్ని నేటి దినపత్రిక సూర్య ఈ నెల నాలుగవ తేదిన "ప్రభుత్వ భూమి - రాజు గారి అల్లుడు ఆక్రమణ" శీర్షికన కథనం ప్రచురించింది. సూర్య కథనానికి ఎట్టకేలకు రెవెన్యూ ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలకు శుక్రవారం అడ్డుకట్ట వేశారు. ప్రభుత్వ భూమిని చదును చేసి ఆక్రమణలను చేస్తున్నట్లు గుర్తించిన రెవెన్యూ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ సహాయకులు, రెవెన్యూ అధికారి సమక్షంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ విషయమై స్థానిక తహాసీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమణ చేస్తే సహించేది లేదని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. గ్రామ స్థాయిలో గల సిబ్బంది వారి పరిధిలోని ప్రభుత్వ భూములను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కూటమి ప్రభుత్వంలో వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్



**మునగపాక, జూన్ 6, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పాత పద్ధతిలో రేషన్ సరుకులు ఇచ్చేలా హామీ ఇచ్చినందున, జూన్ నెల నుంచి ఉదయం 8 నుంచి 12, మధ్యాహ్నం 4 నుంచి 8 రేషన్ ఇచ్చేలా, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, నడవలేని వికలాంగులకు ఇంటి వద్దకే సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు పర్యవేక్షణలో వీఆర్వోలు దగ్గరుండి సరుకులను పంపిణీ చేస్తున్నారు, దీనివలన ప్రజలకు ఎంతో ఆనందం కలిగిస్తుందని, రేషన్ తీసుకున్నా లబ్ధిదారులు హర్షం వెలిబుచ్చారు, శుక్రవారం నాగులపల్లి లో మూడు రేషన్ షాపుల వద్ద వీఆర్వోలు నూక సూరి, మహేష్, డీలర్లు గోవిందా, వెంకట అప్పారావు, రమేష్, అందజేశారు, అలాగే ఉమ్మలాడలో వీఆర్వో సత్యనారాయణ, డీలర్ మణికంఠ ఇంటి వద్దకే రేషన్ సరుకులను పంపిణీ చేశారు.

## కాలువలో పూడికలు, పిచ్చి మొక్కలు తొలగించాలి



బొబ్బిలి, జూన్ 6, మేజర్ న్యూస్: వర్షాకాలం దృష్టి పెట్టుకుని కాలువలో పూడికలు మరియు పిచ్చిమొక్కలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సంబంధించిన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, నాయుడు కాలనీ, ఫ్లై ఓవర్ రోడ్డు మరియు బంగారమ్మ గుడి ఏరియాలలో పర్యటించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఫ్లై ఓవర్ రోడ్డులో కాలువ యొక్క నీరు రోడ్డుపై నిలిచిపోతున్నట్లుగా గుర్తించి నీరు తిరిగి కాలువలలోకి మళ్లించాల్సిందిగా ఆదేశించారు. నాయుడు కాలనీలో కాలువలు యొక్క అవుట్లెట్లను క్లియర్ చేయించి, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి నీరు పారే విధంగా చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. రాజా కాలేజీ రోడ్డు మరియు బంగారమ్మ గుడి ఏరియాలలో జరుగుతున్న మేజర్ డ్రైన్ యొక్క సిల్టు తొలగింపు పనులను పరిశీలించి శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి సూచనలు జారీ చేశారు.

## ఎన్ఎంఎం స్కాలర్ షిప్స్‌కు సారిపల్లి విద్యార్థులు ఎంపిక



నెల్లిమర్ల, జూన్ 6, మేజర్ న్యూస్: మండలంలోని సారిపల్లి గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్)కు ఎంపికయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న రాయి కిరణ్ తేజ, నడిపేన జయంత్ రామ్, మీసాల జమున, రాయి నవీన్ స్కాలర్ షిప్ కోసం ఇటీవల నిర్వహించిన ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. ఆ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, స్కాలర్ షిప్స్‌కు ఎంపికయ్యారు. అర్హత సాధించిన వీరికి ప్రతి ఏటా రూ 12 వేలు చొప్పున నాలుగేళ్ళ పాటు ఉపకారవేతనం అందుతుంది. వీరికి స్థానిక శ్రీనివాస కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు సారిపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక శిక్షణ అందించారు. విద్యార్థులను పాఠశాల హెచ్ ఎం పద్మావతి, విద్యాకమిటీ చైర్మన్ సారిపల్లి వెంకటరావు, కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు సారిపల్లి శ్రీనివాసరావు, గ్రామపెద్దలు అభినందించారు.

## ఓటరు జాబితా సవరణపై సమావేశం



నెల్లిమర్ల, జూన్ 6, మేజర్ న్యూస్: నియోజకవర్గ ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సుదర్శనరావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. మెరుగైన ఓటరు జాబితా తయారీకి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, జనసేన పార్టీ నాయకులు పతివాడ అచ్చిన్నాయుడు, అదపాక చిన్న, పిన్నింటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి మహిళ మృతి



తెర్లా, జూన్ 6, (మేజర్ న్యూస్): మండల పరిధిలోని బూరుపేట గ్రామంలో శుక్రవారం కురిసిన వర్షానికి పిడుగు పడి మహిళ మృతి చెందిన సంఘటన ఇది అందుకు సంబంధించి గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పూడి వలస వెంకటమ్మ(40) ఇంటి నుంచి పశువుల శాలకు వెళుతున్న సమయంలో గాలి వర్షం కురియడంతో పశువులు సాలకు వెళుతున్న సమయంలో పిడుగుపాటు గురై మృతి చెందింది. జరిగిన సంఘటనపై గ్రామస్తులు ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించారు. జరిగిన దారుణ సంఘటన తెలుసుకున్న తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని విషయాన్ని తెలుసుకుని చింతించారు. గ్రామ సర్పంచ్ బూరి మధుసూదనరావు గ్రామస్తులు ఆమె కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతురాలకు భర్త రామిశెట్టి ఇద్దరు పిల్లలు ఉన్నారు జరిగిన సంఘటనపై మృతురాల భర్త పిల్లలు కన్నీటి పర్యంతలయ్యారు.

## పూతిపేటలో ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



నెల్లిమర్ల, జూన్ 6, మేజర్ న్యూస్: నెల్లిమర్ల మండలంలో పూతికపేట గ్రామంలో శుక్రవారం సీతారామ లక్ష్మణ సమేత హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ, నెల్లిమర్ల నియోజకవర్గ కన్వీనర్ బూర్లె శ్రీధర్, మండల అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ .. ప్రభుత్వ లక్ష్యం

### కలెక్టర్ అంబేద్కర్



పూసపాటిరేగ, జూన్ 6, మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. మండలంలోని చింతపల్లి సాగర తీరంలో వందలాది మందితో కలిసి యోగా కార్యక్రమాన్ని కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ మానవ జీవన శైలిలో మార్పు రావాలంటే అది యోగాతోనే సాధ్యమన్నారు. యోగా వలన శారీరక రుగ్మతలను తొలగించడంతోపాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. మే 21 నుంచి జూన్ 21 వరకు జిల్లాలో నిరంతరాయంగా యోగా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా ఎనిమిది లక్షల మందిని భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. చింతపల్లి ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు పర్యాటకుల కోసం డార్మెంటరీలతో పాటు ప్రత్యేక భవంతులను నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు అదే విధంగా చింతపల్లిలో జెట్టి నిర్మాణానికి కూడా చర్యలు తీసుకోనున్నట్లు




తెలిపారు. జెట్టికి సంబంధించిన స్థలం కబ్జా అయిందంటూ జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు బర్రి చిన్నప్పన్న కలెక్టర్ దృష్టి తీసుకువెళ్లగాసర్వే చేసి ఆక్రమణలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతకుముందు సాగర తీరంలో శ్రీకాకుళంకు చెందిన యువకుడు యోగాంధ్రకు సంబంధించిన సైకత శిల్పం నిర్మించడంతో ఆ శిల్పాన్ని పరిశీలించిన కలెక్టర్ అంబేద్కర్ అధికార యంత్రాంగంతో కలిసి ఫోటోలు కి దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ మురళీమోహన్, పలువురు ఉన్నతాధికారులు, సర్పంచ్ బర్రి ముసలి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం తయారీ యూనిట్‌కు శంకుస్థాపన



బాడంగి, జూన్ 6, మేజర్ న్యూస్: దీక్షా మహిళా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో నిర్వహిస్తున్న రైతుల జట్టు ఎఫ్ పి ఓ కి పిఎం ఎఫ్ఎంఈ స్కీం ద్వారా ఆప్కాబ్ మరియు డిసిసిబి బ్యాంకు సహకారం తో మినీ బెల్లం తయారీ యూనిట్ భూమి పూజ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు లు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు . 10 గ్రామాల్లో చెరుకు పండించిన రైతుల వద్ద చెరుకు తీసుకుని ఈ యూనిట్ ద్వారా ఎటువంటి కెమికల్స్ ఉపయోగించకుండా బెల్లం విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం జరుగుతుంది ఈకార్యక్రమంలో డి డి ఎంటి నాగార్జున డి సి సి బి జి ఎం సత్యనారాయణ ఏ ఆర్ ఎస్ సీనియర్ సైంటిస్ట్ పాత్రు, నాబార్డు డి డి ఎం.దినేష్ కుమార్ పార్వతీపురం మన్యం జిల్లా రైతు జట్టు ఎఫ్ పి ఓ డైరెక్టర్ ఎల్ .సత్యం ఈశ్వరరావు గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ 10 గ్రామాల గ్రామ పెద్దలు రైతులు డిఎండబ్ల్యూఎస్ ఎన్జీవో ఎల్ శాంతి మరియు సిబ్బంది పాల్గొన్నారు




## ప్రతీ సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తాం

### శాసనసభ్యులు గొండు.శంకర్

**శ్రీకాకుళం, జూన్ 6, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, నియోజకవర్గంలోని గార, రూరల్ మండలం, నగరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని గత కొద్ది నెలల్లోనే ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యత నిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని, రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యోగాతో నే సంపూర్ణ ఆరోగ్యం

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జూన్ 6, మేజర్‌న్యూస్:** యోగాతో నే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో జరిగిన ప్రత్యేక యోగాసనాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాసనాలు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, యువత పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు గంట సేపు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందని, మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. శరీరానికి అవసరమైన శక్తి యోగా వలన కలుగుతుందని అన్నారు.

యోగా దేశ వారసత్వ సంపదని, ప్రాచీన కాలంలో ఋషులు యోగా చేయడం వలన ఆరోగ్యంగా ఉండేవారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని అన్నారు. యోగా అనేది అనాదిగా వస్తున్నదని,ప్రస్తుతం అందరూ యోగా చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. తక్కువ వయస్సుకే శరీరంలో అన్ని సమస్యలు వస్తున్నాయని యోగా తో వాటిని జయించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో ఒక భాగంగా మలుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలాస ఆర్డిఓ జి. వెంకటేష్, పశు వైద్య శాఖ అధికారి పోతనపల్లి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, టిడిపి నాయకులు విఠల్, గాలి కృష్ణారావు, దడియాల నరసింహులు, చంద్రశేఖర్ త్యాడి, మల్లిపెద్ది చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కొస్తా రైల్వే జోన్ జిఎం నియామకం హర్షణీయం

### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, జూన్ 6, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం దక్షిణ కొస్తా రైల్వే జోన్ కు మరో ముందడుగు పడిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు శర వేగంగా సాగుతుంది. అందులో భాగంగా రైల్వే జోన్ కు తొలి జిఎం గా సందీప్ మాధుర్ ను కేంద్ర ప్రభుత్వం నియమించడం హర్షం నీయమన్నారు. జోన్ ఏర్పాట్లు లో అత్యంత కీలకమైన చర్యగా భావిస్తున్నాను. పరిపాల అనుమతులు పనులు వేగవంతం అయ్యేందుకు ఇది ఉపకరిస్తుందని తెలిపారు. రైల్వే జోన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.గత ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైల్వే జోన్ పనులు నిలిచిపోయాయని ఆరోపించారు .జోన్ కు అవసరమైన 54 ఎకరాల భూమి కేటాయించకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. దీనివలన ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం జరిగిందని. ప్రస్తుతం రైల్వే జోన్ పనులు తిరిగి ప్రారంభమై వేగవంతంగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.ఇప్పటికే 54 ఎకరాల భూమిని రైల్వే శాఖ కు అప్పగించడం జరిగిందని.జోన్ ఏర్పాటుతో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందడంతో పాటు రైల్వే ఆపరేషన్స్ సమర్థవం తంగా చేపట్టేందుకు వీలవుతుందని పేర్కొన్నారు .విశాఖలోని మూడసర్ లోవలో ఇప్పటికే స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపా రు.రూ 149 కోట్ల వ్యయంతో 9 అంతస్తుల రైల్వే జోన్ ప్రధాన కార్యాల యం నిర్మాణం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ప్రధాన మంత్రి , రైల్వే శాఖ మంత్రితో దప దపాలుగా చర్చలు జరిపి రైల్వే జోన్ ఏర్పాటుకు వేగం పెంచడం అయింది గత 12 నెలల కాలంలో రూ.75 వేలకోట్ల జాతీయ రహదారి ప్రాజెక్టులు రూ.72 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని అన్నారు. తద్వారా రాష్ట్ర అభివృద్ధి చురుగ్గా సాగుతోంది. విశాఖ రైల్వే జోన్ పై గజిట్ నోటిఫికేషన్ త్వరలో ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుంది. దీనివలన ఉత్తరాంధ్ర జిల్లాలకు మరింత అభివృద్ధి సూచికలు రానున్నాయని పేర్కొన్నారు.

# దక్షిణ కొస్తా రైల్వే జోన్‌కు మరో ముందడుగు

### - రైల్వే జోన్‌కు తొలి జిఎంగా సందీప్ మాధుర్‌ను నియమించడం హర్షం

### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జూన్ 6, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం దక్షిణ కొస్తా రైల్వే జోన్‌కు మరో ముందడుగు పడిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు శర వేగంగా సాగుతుందని, అందులో భాగంగా రైల్వే జోన్‌కు తొలి జిఎంగా సందీప్ మాధుర్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించడం హర్షం నీయమన్నారు. జోన్ ఏర్పాట్లులో అత్యంత కీలకమైన చర్యగా భావిస్తున్నానని, పరిపాల అనుమతులు పనులు వేగవంతం అయ్యేందుకు ఇది ఉపకరిస్తుందని తెలిపారు. రైల్వే జోన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటురన్నారు. గత ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రైల్వే జోన్ పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. జోన్‌కు అవసరమైన 54 ఎకరాల భూమి కేటాయించకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. దీనివలన ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం జరిగిందని. ప్రస్తుతం రైల్వే జోన్ పనులు తిరిగి ప్రారంభమై వేగవంతంగా పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇప్పటికే 54 ఎకరాల భూమిని రైల్వే శాఖ కు అప్పగించడం జరిగిందని.జోన్ ఏర్పాటుతో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందడంతో పాటు రైల్వే ఆపరేషన్స్ సమర్థవంతంగా చేపట్టేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. విశాఖలోని మూడసర్ లోవలో ఇప్పటికే స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. రూ 149 కోట్ల వ్యయంతో 9 అంతస్తుల రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ప్రధానమంత్రి , రైల్వే శాఖ మంత్రితో దప దపాలుగా చర్చలు జరిపి రైల్వే జోన్ ఏర్పాటుకు వేగం పెంచడం జరిగిందని, గత 12 నెలల కాలంలో రూ.75 వేలకోట్ల జాతీయ రహదారి ప్రాజెక్టులు రూ.72 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి తీసుకురావడం జరిగిందని అన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**జలుమూరు, జూన్ 6, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. జలుమూరు మండలం చల్లవానిపేట పిఎసిఎస్ కార్యాలయం వద్ద రైతులకు రాయితీపై వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్సిడీపై వీటిని అందిస్తున్నామని ఈ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు , సర్పంచులు దుంగ స్వామిబాబు, పంచిరెడ్డి రామచంద్రరావు , బగ్గు గోవిందరావు, జలుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఖైరి భాస్కరరావు , సర్పంచ్లు ,ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఎంపీడీవో , వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఎంపీడీవో కే అప్పలనాయుడు, వ్యవసాయ అధికారి కే సురేష్, ఎక్స్ సర్పంచ్ గురువిల్లి రూన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించిన గంటా



**భీమునిపట్నం, జూన్ 6, మేజర్‌న్యూస్:** భీమిలి జోన్ 3వ డివిజన్ ఎగువపేట గ్రామం మత్స్యకారుల కుటుంబానికి చెందిన వాసుపల్లి ఆకాశం, శాంతిల కుమారుడు వాసుపల్లి అభినయ్ కి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన 60,000 రూపాయలు చెక్కును భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా అందించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు తెలియజేసారు. వాసుపల్లి అభినయ్ కి ఆరోగ్యం సరిగా లేక విశాఖలో ఉన్న ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారని అన్నారు. అప్పుచేసి బాబును బ్రతికుంచుకోవాలనే తపనతో తల్లిదండ్రులు ఎంతో ఆవేదన చెందారని అన్నారు. పేద కుటుంబంలో పుట్టి పెరిగిన వీరికి ఇలాంటి ఆర్థిక పరమైన ఇబ్బందులు ఇంకా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తాయని అన్నారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సిఎమ్ సహాయనిధి ద్వారా పేదల ఆసుపత్రి ఖర్చులు భరించడం కోసం నిధిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. పేద కుటుంబాల్లో నూతన వెలుగులు నింపేందుకు ఈ సిఎమ్ సహాయనిధి తోడ్పాటునిస్తుందని అన్నారు. మా ప్రియతమ నాయకులు, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం అది తక్షణమే అమలు అయ్యేవిధంగా చేయడం శుభపరిణామమని అన్నారు. వీరి కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు నారా లోకేష్ బాబుకి హృదయపూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు.

## సమస్యలపై ఇంచార్జ్ కమిషనర్‌కి కార్పొరేటర్ వినతి



**విశాఖపట్నం, జూన్ 6, మేజర్‌న్యూస్:** 38వ వార్డు లో సమస్యల ను వార్డ్ కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి, నరసింహచారి దంపతులు జీవీఎంసీ కమిషనర్, మేయర్ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా నాలుగు దశాబ్దాల క్రితం వేసిన అండర్ గ్రౌండ్ ఐరన్ వాటర్ పైప్ లైన్లు లీకేజ్ అవుతున్నాయని తెలియజేశారు. పక్కనే ఉన్న డ్రైనేజ్ నీరు లీకైన వాటర్ పైప్ లైన్ లోకి చేరడంతో త్రాగునీరు కలుషితమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కొంతకాలంగా సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ పనులను కనీసం 30% కూడా పూర్తి చేయలేదని చెప్పారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన శత శాతం పనులు పూర్తిచేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే మత్స్యకారుల, ముస్లిం సామాజిక భవనాలు కొరకు వార్డులో 600 గజాల స్థలాన్ని కేటాయించి శంకుస్థాపన చేసినప్పటికీ.., ఆయా పనులు ఇప్పట వరకు ప్రారంభం కాలేదని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ స్థలం కబ్జా కాకుండా వెంటనే పనులు ప్రారంభించాలని కమిషనర్ కు, మేయర్ కు విన్నవించారు. అలాగే వార్డులో బీసీలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. విద్యుత్ సంబంధించిన సమస్యల తో పాటు పలు సమస్యలను కూడా కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహ చారి దంపతులు వారి దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం సమర్పించారు. దీనిపై మేయర్, కమిషనర్ ఇరువురు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## జైల్ లో ఖైదీలకు గంట యోగా కార్యక్రమం



**ఆరిలోవ, జూన్ 6, మేజర్‌న్యూస్:** విశాఖ సెంట్రల్ జైల్ లో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, ఉదయం ఓపెన్ ఆడిటోరియంలో ఖైదీలకు గంట సమయం యోగా కార్యక్రమం జైలు అధికారుల సమక్షంలో జైల్లో యోగా ఖైదీలందరు రోజు యోగా చేద్దాం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను నిర్మిద్దాం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఖైదీల ఆరోగ్యానికి, శక్తికి, మానసిక శాంతికి మేలు కలిగించే ఉద్దేశంతో రూపొందించబడిందని అన్నారు. ప్రతి రోజు, ఖైదీలు యోగా సాధనలో పాల్గొని, తమ శరీరాన్ని, మానసిక స్థితిని మెరుగుపరచుకునే అవకాశాన్ని పొందుతారు . యోగా దినోత్సవం నేపథ్యంలో ఈ కార్యక్రమం మరింత విజయవంతంగా ఎక్కువ మంది ఖైదీలను భాగస్వామ్యపరచే దిశగా కొనసాగుతుంది. "జూన్ 21, నాటి అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు జైలులోఉన్న ఖైధీలందరితోను జైల్లో యోగా సాధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వార్డు సమస్యలపై వినతిపత్రం అందజేత

**– కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ**



**ఆరిలోవ, జూన్ 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు శివాజీనగర్ లో ఆర్. సీ.సీ ప్రధాన గెడ్డ సైడ్ వాల్స్ పూర్తిగా పడిపోయి, శిధిలా అవస్థకు చేరుకొన్నాయి. సిద్ధార్థ నగర్, సాయి నగర్, శివ శంకర్ నగర్ వద్ద గతంలో సుమారు 20 సంవత్సరాల క్రితం నిర్మించిన కాలువలు పూర్తిగా పాడైపోయాయి, సి.సి. రోడ్లు, సి.సి. డ్రైన్లు, కాలువలు, రోడ్లు పూర్తిగా శిధిలా అవస్థకు చేరుకోవడం వలన ఇప్పుడు ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున సెక్టార్–4 విష్ణుపురి కాలనీ వద్ద మూడు రోడ్లు, ప్రియదర్శని కాలనీ ఒక రోడ్డు, ఆపరేషన్ కాలనీ వద్ద రెండు రోడ్లు, సి.సి. డ్రైన్లు, సిఐడి ఆఫీస్ వద్ద రోడ్లు, ఎస్ఎస్ఎన్ నగర్ శ్మశాన వాటిక ప్రహరీ గోడ హైట్ పెంచవలను, పైనాపిల్ కాలనీ వద్ద బి.టి. రోడ్డు నిర్మించాలని జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

## సమ్మర్ ఒరియంటేషన్ ప్రోగ్రాం విజ్ఞాన శిబిరం ముగింపు

**ఆనందపురం, జూన్ 6, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రంథాలయంలో మే 28 నుండి నుండి జూన్ 6 వరకు నిర్వహించిన సమ్మర్ ఒరియంటేషన్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి బి.వి. ఎస్ అప్పారావు అధ్యక్షతన జరిగినది ముఖ్య అతిధులు గా స్థానిక నాయకులు చందక సూరిబాబు, కొట్యాడ రెడ్డి బాబు ,శ్రీ కొట్యాడ సత్యమూర్తి విచ్చేశారు కార్యక్రమంలో



ముందుగా విద్యార్థినీ విద్యార్థులుతో మాస్ రీడింగ్ ( పుస్తక పఠనం ) చేశారు. హాజరైన విద్యార్థులు తో పలు సాంస్కృతిక కార్యక్రమం లు ( డాన్స్ వగైరాలు )నిర్వహించడమైనది అనంతరం సమ్మర్ ఒరియంటేషన్ ప్రోగ్రాం నకు ఎక్కువ రోజులు హాజరైన విద్యార్థులు కు ప్రోత్సాహిక బహుమతులు ముఖ్య అతిధిలు చేతులు మీదుగా అందించబడినవి గ్రంథాలయాధికారి బి వి ఎస్ అప్పారావు వందన సమర్పణ తో 2025 సంవత్సరం సమ్మర్ ఒరియంటేషన్ ప్రోగ్రాం విజయవంతం గా ముగించడమైనది.

## ఇన్చార్జ్ కమిషనర్ హరేందిరప్రసాద్ కు వినతిపత్రం అందించిన కార్పొరేటర్ మొల్లి హేమలత

**మధురవాడ, జూన్ 6, మేజర్‌న్యూస్:** శుక్రవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లిహేమలత 5వ వార్డ్ అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ అయిన కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందించి వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించి వార్డ్



అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముఖ్యమైన సమస్య: శారదానగర్ కాలనీ కొండ ఎగువ ప్రాంతం నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ బస్టాప్ కు వెళ్లేందుకు రోడ్డు.,బొట్టవానిపాలెం, సాయిరాంకాలనీ,మారికవలస రాజీవ్ గృహకల్ప, బోరవానీపాలెం, పరదేశిపాలెంలలో గల స్మశానవాటిక ల అభివృద్ధి పరచాలని,నగరంపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు అభివృద్ధి పనులు సత్వరమే ప్రారంభించాలని,.రాజీవ్ గృహకల్ప,జే.ఎన్.ఎన్.యు. ఆర్.ఎం.కాలనీలలో యూజీడి సమస్య పరిష్కారానికి గత కౌన్సిల్ సమావేశాల్లో నిధులు మంజూరైన ఇంతవరకు పనులు కాలేదని,వెంటనే పనులు జరిగేటట్లు పరిష్కార మార్గం చూపాలని, మారికవలస గ్రామంలో ఉన్న పార్కు స్థలము ఆక్రమణకు గురి కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, వైయస్సార్ కాలనీ, జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. కాలనీలకు స్మశాన వాటిక ఏర్పాటుకు స్థలాలను ఏర్పాటు చేయాలని, బొట్టవానిపాలెం చెరువు సర్వే నెంబర్ 61,నగరంపాలెం సర్వే నెంబర్ 51చెరువులు ఆక్రమణకు గురికాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పరచాలని, మారికవలస నుండి నేషనల్ హైవే వరకు ఉన్న బీటీ రోడ్డు త్వరిత గతిన పునఃనిర్మించవలసిందిగా కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు. మరియు 5వ వార్డు లో అధిక జనాభా,విస్తీర్ణం దృష్ట్యా చాలా పెద్ద వార్డు అయినందున పారిశుధ్య కార్మికుల కొరత పట్టిపీడిస్తోంది,వార్డులో చాలాచోట్ల పారిశుధ్యం పరిస్థితి అధ్వానంగా ఉంది, ముఖ్యంగా డంపింగ్ యార్డ్ కూడా మా వార్డులో ఉన్నందున మా వార్డులో ఉన్న పారిశుద్ధ్య కార్మికులను అక్కడకి తరలించడం జరుగుతుంది.స్థానిక కాలనీలలో పారిశుధ్య కార్మికుల కొరత ఉన్నందున ప్రజల అవసరార్థం 5వ వార్డులో క్రొత్తగా ప్రతీ సచివాలయానికి అదనంగా ఇద్దరు చొప్పున పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని. కావున తమరు మరొకమారు మా అభ్యర్ధనను పరిశీలించి త్వరితగతిన పునరుద్ధరణ పనులు జరిగేలా తగుచర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ మొల్లిహేమలత కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## మొక్కలను పిల్లల వలే పెంచాలి

**– పినాకిల్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఇందిరా**

**ఆరిలోవ, జూన్ 6, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం, జీవీఎంసీ గాయత్రి వెల్ఫేర్ కల్చర్ అకాడమీ సంయుక్త నిర్వహణలో పినాకిల్ హాస్పిటల్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దిన వారోత్సవాల సందర్భంగా సిహెచ్ ఇందిర, జీవీఎంసీ యూనిసెఫ్ విభాగ ప్రాజెక్ట్



డైరెక్టర్ నీలి శ్రీనివాస రాజమణి పినాకిల్ హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు .ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ విశాఖ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దటానికి పినాకిల్ హాస్పిటల్ సహకారం ఉంటుందని హాస్పిటల్ ఆవరణలో సుమారు 550 మొక్కలు నాటుతున్నామని జిల్లాస్థాయిలో పది లక్షల మొక్కలు నాటాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని నిర్వహించు నట్లు తెలిపారు. సహజ సిద్ధమైన అందాలతో ప్రకృతి మాత ఒడిలో నిర్మాణం అవుతున్న విశాఖ ను పరిరక్షించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు . మానవుని జీవన పెరుగుదలకు మొక్కలు పెంపకం, వాటి వలన వచ్చే ఆక్సిజన్ చాలా అవసరమని , ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ ఉదయం, సాయంత్రం నడక అలవాటు చేసుకోవాలని ఈనెల 21వ తేదీన ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా ప్రధాని మోడీ పిలుపు తో యావత్ ప్రపంచము యోగా సాధన చేస్తున్నారని , ప్రతి నిత్యం యోగ సాధన వల్ల అనేక రుక్మాతలను నివారించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పినాకిల్ హాస్పిటల్ మెడికల్ సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కృష్ణ నాయక్ మరియు మెయింటెనెన్స్ అధికారులు వెంకటేష్ , దేవిడ్ , రమేష్ , జీవీఎంసీ ప్రతినిధి అక్షిత మొదలగువారు పాల్గొని మొక్కలు నాటారు.

# కమిషనర్ చుట్టూ కౌన్సిల్








(మొదటి పేజీ తరువాయి)

వెంటనే వైసీపీ కార్పొరేటర్లు సభను అడ్డుకున్నారు. ప్లకార్డులతో మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. జీవీఎంసీకి తక్షణమే కమిషనర్‌ను నియమించాలని పట్టుబట్టారు. కీలకమైన జీవీఎంసీ కమిషనర్ పోస్టును నెలల తరబడి భర్తీ చేయకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 15 నిమిషాల వరకు వీరి నినాదాలతో సభ దద్దరిల్లింది. దీనిపై మేయర్ పీలా శ్రీనివాసరావు పలుమార్లు సభ్యులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ముందు పహల్గామ్ ఉగ్రదాడిలో మృతులకు సంతాప తీర్మానం చేయాలని చెప్పడంతో వైసీపీ సభ్యులు వారి సీట్లలో కూర్చున్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.

## ఇంచార్జ్ కమిషనర్ రాకపోవడంతో బ్రేక్

కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవ్వాల్సి ఉండగా.. 10 నిమిషాలు ఆలస్యంగా సభ్యులు కౌన్సిల్ హాల్‌కు చేరుకున్నారు. ముందు కమిషనర్‌ను నియమించాలని పట్టుబట్టిన వైసీపీ సభ్యులు సంతాప తీర్మానం తర్వాత ఇంచార్జ్ కమిషనర్ రాకుండా సభను ఎలా నిర్వహిస్తారని మళ్లీ సభను అడ్డుకున్నారు. ఇంచార్జ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీడియో కాన్ఫరెన్స్‌లో ఉండడంతో కౌన్సిల్‌కు హాజరుకాలేదు. దీంతో ఇంచార్జ్ కమిషనర్ లేకుండా సభను నిర్వహించడం సాంప్రదాయం కాదని, ఆయన వచ్చేంత వరకు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. దీంతో మేయర్ పీలా శ్రీనివాసరావు కౌన్సిల్ ప్రారంభమైన 15 నిమిషాల్లోనే టీ బ్రేక్‌ను ప్రకటించారు. 30 నిమిషాల తర్వాత ఇంచార్జ్ కమిషనర్,కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కౌన్సిల్‌కు రావడంతో తిరిగి సభ ప్రారంభమైంది.

## జీరో అవర్ కోసం పట్టు

అనంతరం అజెండాలో అంశాలపై చర్చించాలని మేయర్ పీలా శ్రీనివాస్ సభ్యులను కోరగా.. ముందు జీరో అవర్ కావాలని పట్టుబట్టారు. దీనికి మేయర్ అంగీకరించారు. తొలుతగా రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు మాట్లాడుతూ జీవీఎంసీకి నాలుగు నెలలుగా కమిషనర్ లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. కార్పొరేటర్లు, స్థానిక ఎమ్మెల్యేలు దీనిపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి రెండు, మూడు రోజుల్లో కమిషనర్‌ను నియమించేలా చూడాలని సూచించారు.

## ఎవడ్రా నువ్వు

జీరో అవర్‌లో కార్పొరేటర్ కంపా హనోక్ మాట్లాడుతుండగా.. వైసీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లూ శంకరరావు అడ్డు తగిలారు. దీనిపై హనోక్ రగిలిపోయారు. 'ఎవడ్రా నువ్వు' అంటూ నోరు పారేసుకున్నారు. దీనిపై సభలో కొంత సేపు గందరగోళం నెలకొంది. వెంటనే రాజ్యసభ సభ్యుడు గొల్లబాబూరావు కల్పించుకుని.. వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచి పార్టీ మారావన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హనోక్‌కు చెప్పారు. సభ్యుడిపై అమర్యాదగా మాట్లాడడం మంచిది కాదని సూచించారు. దీంతో వెంటనే హనోక్ సారీ చెప్పడంతో వివాదం సద్దుమనిగింది.

## పీలా గోవింద్ ఏ హెూదాలో కూర్చున్నారు

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ కౌన్సిల్ సమావేశంలో కూర్చోవడంపై డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ఎమ్మెల్యే కాదని, ఏ హెూదాలో సమావేశానికి హాజరయ్యారని ప్రశ్నించారు. దీనిపై జీవీఎంసీ అధికారులు స్పందిస్తూ.. పీలా గోవింద్ ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నారని, కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడంతో ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని సమాధానమిచ్చారు.

## నైట్ ఫుడ్‌కోర్టుపై మళ్లీ రగడ

జైలు రోడ్డులోని నైట్ ఫుడ్‌కోర్టుపై మరోసారి రగడ జరిగింది. అనధికారికంగా అనేక మంది స్టాల్స్ ఏర్పాటు చేసుకున్నారని, వెంటనే వాటిని తొలగించాలని కౌన్సిల్‌లో అనేక సార్లు చర్చించి తీర్మానం చేసినా చర్యలు తీసుకోకపోవడంపై వైసీపీ కార్పొరేటర్ బిపిన్‌కుమార్ జైన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. దీనికి మిగిలిన సభ్యులు కూడా వంత పాడారు. మరో కార్పొరేటర్ పీవీ సురేష్ మాట్లాడుతూ.. వార్డుల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ఫిర్యాదు చేస్తే.. అలాగే జరుగుతాయని జోనల్ కమిషనర్ తేలికగా మాట్లాడుతున్నారని మండాపడ్డారు.

## జీవీఎంసీలో ఘోస్ట్ ఉద్యోగులు

జీవీఎంసీలో ఘోస్ట్ ఉద్యోగులు ఉన్నారని గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. వారు పని చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారని చెప్పారు. దీనిపై వెంటనే విచారణకు ఆదేశించాలని, అటువంటి వారిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖ డెయిరీ వెనుక రైతులు పంట సాగు చేసుకుంటున్నారని, అయితే పోలాల్లోకి డెయిరీ వ్యర్థాలు చేరుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే దీనిపై దృష్టి పెట్టి అక్కడ డ్రయిన్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## 4 నుంచి 7 వరకు ఇంచార్జ్ కమిషనర్ ఉండాలి

ఐదు నెలలుగా జీవీఎంసీకి కమిషనర్ లేకపోవడం దారుణమని వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన లేకుండా నిధులు మంజూరు చేసిన ఫలితం ఉండదన్నారు. పూర్తి స్థాయి కమిషనర్ ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఐదు నెలలుగా కమిషనర్‌ను వేయకపోవడానికి ప్రభుత్వంలో ఐఏఎస్‌లు లేరా? అని ప్రశ్నించారు. రెగ్యులర్ కమిషనర్‌ను వేసేంత వరకు ఇంచార్జ్ కమిషనర్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రతి రోజు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు జీవీఎంసీలో అందుబాటులో ఉండాలని కోరారు.

## వర్క్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేయరా?

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు దీర్ఘకాలంగా ఒకే చోట పని చేస్తున్నారని, వారిపై అవినీతి ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయని పేర్కొన్నారు. వారిని ఎందుకు బదిలీ చేయడం లేదని ప్రశ్నించారు. కీలకమైన జీవీఎంసీకి నెలల తరబడి కమిషనర్‌ను నియమించకపోవడం దారుణమన్నారు. ఇటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఏ కార్పొరేషన్‌కు ఉండదన్నారు. అలాగే జీవీఎంసీ చేపడుతున్న పనులకు టెండర్ అంచనాల కంటే కాంట్రాక్టర్లు 25 శాతం తక్కువకు ఎలా వేసి పనులు చేస్తున్నారని అడిగారు. అధికారులు ఎక్కువ ఎస్టిమేషన్ వేసి టెండర్లు పిలుస్తున్నారా? కాంట్రాక్టర్లకు లీకులు ఇస్తున్నారా? అన్ని ప్రశ్నించారు. ఇలా జీరో అవర్‌కే 2గంటలకు పైగా కేటాయించారు. అనంతరం బ్రేక్ తర్వాత అజెండాలో అంశాలపై చర్చించారు.

## అన్ని వార్డులో తృప్తి క్యాంటీన్లు పెట్టాలి

నగరంలో గుర్తించిన ఐదు ప్రాంతాల్లో తృప్తి క్యాంటీన్ల ఏర్పాటు అంశం చర్చకు రాగా.. కార్పొరేటర్లు స్పందిస్తూ.. ఏ ప్రాతిపదికన ఈ క్యాంటర్లు ఏర్పాటు చేస్తున్నారో వివరించాలని అధికారులను అడిగారు. దీనిపై యూసీడీ పీడీ సత్యవేణి మాట్లాడుతూ రూ.14.50 లక్షలు ఖర్చవుతుందని, ఇందులో 75 శాతం సారా అనే సంస్థ, 25 శాతం డ్వాక్రా సంఘాలు భరించాల్సి ఉంటుందని తెలిపారు. కంటైనర్‌లో ఏర్పాటు చేసే ఈ క్యాంటీన్ 24 గంటలు ఉంటుందని, ఇందులో వెజ్, నాన్‌వెజ్ టిఫిన్స్, బిర్యానీలు ఉంటాయని వెల్లడించారు. దీంతో ఈ క్యాంటీన్లు అన్ని వార్డుల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## సౌర విద్యుత్‌ను జీవీఎంసీ నిర్వహించాలి

రైవాడ వద్ద సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు అంశంపై సభ్యులు విముఖత వ్యక్తం చేశారు. ఈ ప్లాంట్‌ను స్మార్ట్ ప్రాజెక్టులు చేపట్టే జీవీఎస్ఎస్ఎల్ సంస్థకు కేటాయించాలని అజెండాలో చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. స్మార్ట్ ప్రాజెక్టులన్నీ ఈ సంస్థే చేపడుతోందని, జీవీఎంసీకి పైసా ఆదాయం కూడా రావడం లేదని సభ్యులు చెప్పారు. జీవీఎంసీ సొంతంగా విద్యుత్ ప్లాంట్‌ను నిర్వహించడం మంచిదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో ఆ అంశాన్ని వాయిదా వేశారు.

## 28 అంశాలకు ఆమోదం

కౌన్సిల్ సమావేశంలో చర్చించడానికి ప్రధాన అజెండాను 27 అంశాలను సిద్ధం చేశారు. వీటిలో మూడింటిని వాయిదా వేశారు. మిగిలిన 24 అంశాలకు ఆమోద ముద్ర వేశారు. అలాగే టేబుల్ అజెండా కింద మరో 6 అంశాలపై చర్చించారు. వాటిలో కూడా నాలుగు అంశాలను ఆమోదించి రెం%వి% ంటిని వాయిదా వేశారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గాల వారీగా జోన్ల ఏర్పాటు అంశంపై కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. సింహాచలం భీమిలి నియోజకవర్గ పరిధిలో ఉంటుందని, అలా అని మధురవాడకు జోనల్ కార్యాలయం పరిధిలో ఏర్పాటు చేస్తే ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సభ్యులు కోరడంతో ఈ అంశాన్ని వాయిదా వేశారు. అలాగే కోళ్ల వ్యర్థాలు, టీడీఆర్‌లు, ఇలా 11 అంశాలను కలిపి ఒక అంశంగా అజెండాలో చేర్చగా.. అప్పటికే రాత్రి 8.30 దాటడంతో వాటిపై చర్చించే సమయం లేదని సభ్యులు చెప్పారు. వచ్చే కౌన్సిల్ సమావేశంలో వీటిని అజెండాలో చేర్చితే చర్చించవద్దని సూచించారు. దీంతో ఆ అంశాన్ని వాయిదా వేశారు. చివర్లో మళ్లీ జీవో అవర్‌ను ప్రారంభించగా.. సభ్యులు ఒక్కొక్కరుగా వెళ్లిపోవడం ప్రారంభించారు. దీంతో మేయర్ పీలా శ్రీనివాసరావు సమావేశాన్ని ముగిస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై ప్రతి 45 రోజులకు కచ్చితంగా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్లు స్థల పరిశీలన



**పార్వతీపురం, జూన్ 06, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 9న పార్వతీపురంలో పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పరిశీలించారు. శుక్రవారం ఉదయం అమరావతి నుండి వచ్చిన లోకేష్ బృందంతో కలిసి లోకేష్ పర్యటన మార్గాలను పరిశీలించి సంబంధిత నాయకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## 'ప్రజా దర్బార్' నిర్వహించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 6 (మేజర్ న్యూస్):** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలను ఎమ్మెల్యేకు అందించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తం నాయుడు, అంబటి రాంబాబు, సింహాచలం, పల్లా రాంబాబు, కలిసేటి కొండయ్య, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటికి సూర్య ఘర్ ఉండాలి



**పార్వతీపురం, జూన్ 6, మేజర్ న్యూస్:** ప్రతి ఇంటికి సూర్య ఘర్ ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. పార్వతీపురం పట్టణంలో ఎస్ ఎన్ ఎం కాలనీ లో పీఎం సూర్య ఘర్ లబ్ధిదారుల నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కృష్ణ మూర్తి అనే లబ్దిదారుని ఇంటి వద్ద నమోదు కార్యక్రమాన్ని స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిఎం సూర్య ఘర్ పథకం ఎంతో ప్రయోజనకరమైనదన్నారు. సూర్య ఘర్ ఏర్పాటు చేసుకొనుటకు రుణాలు అందించడం జరుగుతుందని, ఈ రుణాలు మూడు, నాలుగు సంవత్సరాలలో తిరిగి చెల్లించే అవకాశం ఉంటుందని చెప్పారు . అనంతరం విద్యుత్తు ఉచితంగా లభిస్తుందని కలెక్టర్ చెప్పారు. విద్యుత్ ఉత్పత్తి ఎక్కువ చేస్తే దాన్ని విక్రయించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి ఒక్కరు సూర్య ఘర్ క్రింద సౌర విద్యుత్తును ఏర్పాటు చేసుకోవాలని కోరారు. తక్కువ ఖర్చుతో మనకు అవసరమైన మేరకు యూనిట్లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. దీనికి ప్రత్యేకంగా స్థలం అవసరం లేదని, ఇంటి పైకప్పున పెట్టుకోవచ్చుని లేదా గృహం వద్ద ఎక్కడైనా స్థలం ఉంటే అచ్చట కూడా పెట్టుకునే అవకాశాలు ఉందని అన్నారు. సూర్య ఘర్ పర్యావరణ హితమైనదని కలెక్టర్ చెప్పారు. పట్టణాల్లో మరింత మంది ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతా రామాంజనేయ స్వామి పాదుకలు, పీఠకం ప్రతిష్ఠ



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 6 (మేజర్ న్యూస్):** శుక్రవారం పవిత్ర ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గుమ్మ లక్ష్మీపురంలో ఉన్న పురాతన ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీశ్రీ శ్రీ సీతారామ రామాంజనేయ స్వామి పాదుకలు, పీఠకం ప్రతిష్ట మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ నాయుడులు కింతలి వారి కుటుంబంతో సహా, మద్ది దొరబాబు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో గ్రామములో ఉన్న భక్తులు విరివిగా పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు, సర్పంచ్ గౌరీ శంకర్రావు పాల్గొన్నారు.

## హెచ్‌డబ్ల్యూఓల పదోన్నతులు ఆపాలి

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 6 (మేజర్ న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల పదోన్నతలను ఆపాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కార్యదర్శి పీ. రంజిత్ కుమార్ కోరారు. పార్వతీపురం మణ్యం జిల్లాలో పలువురు నల్గొ తరగతి ఉద్యోగులకు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా పదోన్నతులు ఇచ్చేందుకు ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ విభాగం అధికారులు సిద్ధం అవుతున్నారన్న సమాచారం నేపథ్యంలో ఈ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అవసమైన చర్యలు తీసుకోవాలని, అలాగే పై పోస్టులకు పత్రిక ప్రకటన చేసి, నియమ, నిబంధనలు పక్కాగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అప్పటి వరకు ప్రక్రియ ఆపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.




## యోగా జీవితంలో భాగం కావాలి

### కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, జూన్ 6, మేజర్ న్యూస్:** ప్రతీ ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పార్వతీపురం మండలం నర్సిపురం జిల్లా పరిషత్ స్కూల్ ఆవరణలో పోలీస్ శాఖ యోగాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలోజిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వి.మాధవ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ రోజు యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలను జయించవచ్చున్నారు. యోగా స్వయంగా చేయడంతో పాటు మరో పది మందికి యోగాపై ప్రేరణ, ఆసక్తి కలిగించాలని కలెక్టర్ కోరారు. మన శరీరంతో ఆత్మ సంయోగం చెందడమే యోగా ప్రక్రియని తెలిపారు. యోగాలో కొన్ని ప్రక్రియల వల్ల మనసు సంతోషంగా ఉంటుందన్నారు. యోగా వల్ల బుద్ధి, మనసు మన అధీనంలో ఉంటాయని పేర్కొన్నారు. కనీసం రోజుకు పదిహేను నిముషాలైనా యోగా చేయాలని సూచించారు. సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ మాధవ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ రోజు యోగా మనతో పాటు కుటుంబ సభ్యులతోనూ చేయించాలని అన్నారు. యోగా ప్రపంచానికి విశ్వ గురువులాంటిదని ఎస్.పి తెలిపారు. పోలీస్ శాఖలో ఫిట్నెస్ తో పాటు మనసుని ప్రశాంతంగా ఉంచుకున్నపుడే చేసే పనిపై ఏకాగ్రత



కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ అంకిత సురానా, డిఎస్పి థామస్ రెడ్డి, యోగ గురువు పి. శ్రీనివాసరావు, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## పుష్ప శ్రీవాణికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి గోపాల్



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 6 (మేజర్ న్యూస్):** వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా రెండవసారి యువజన విభాగం లో నిమ్మక గోపాల్ ను నియమించిన సందర్బంగా మాజీ మంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి, పార్వతిపురం మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షులు పరీక్షిత్ రాజు లకు కృతజ్ఞతలు తెలపడం జరిగిందనీ నీమ్మక గోపాల్ తెలిపారు.ఈ మేరకు తనపై అధిష్టానం ఉంచిన నమ్మకం మేరకు తాను యువజన విభాగంపై దృష్టి కేటాయించి తగు మేరకు అభివృద్ధిని చేస్తానని తెలిపారు. యువతను ఉత్తేజపరిచే వైసిపి పార్టీని రాష్ట్రంలో పురుగు అభివృద్ధికి తీసుకువస్తానని ఈ సందర్భంగా నిమ్మక గోపాల్ తెలిపారు. పుష్ప శ్రీవాణి కి కలిసిన వారిలో ఎంపీపీ దీనమయ్య, వైస్ ఎంపీపీ లక్ష్మణరావు, వైసిపి నాయకులు మోహన్ దాస్, మహేష్, సూర్యారావు, తదితరులు ఉన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## మార్కెట్‌ను సందర్శించిన అనూష



**పార్వతీపురం, జూన్ 06, మేజర్ న్యూస్ :** పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ్ చంద్ర సతీమణి అనూష శుక్రవారం ఉదయం పార్వతీపురం మార్కెట్ ను సందర్శించారు. మార్కెట్లో వ్యాపారులు, కొనుగోలుదారులతో మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. నిత్య అవసరాల ధరలు, రైతులకు గిట్టుబాటు ధరలు తదితర అంశాలపై ఆరా తీశారు. మరోవైపు మార్కెట్ సందర్శనకు వచ్చిన శ్రీమతి అనూషతో వ్యాపారులు కొనుగోలుదారులు ఆప్యాయంగా మాట్లాడి తమ కష్టసుఖాలను పంచుకున్నారు. అక్కడి సమస్యలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకెళ్తానని శ్రీమతి అనూష వారికి హామీ ఇవ్వగా వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లాఆసుపత్రులో పర్యటించిన శ్రీమతి అనూష. ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సతీమణి శ్రీమతి అనూష శుక్రవారం ఉదయం పార్వతీపురం ఆసుపత్రిలో పర్యటించారు. గైనకల్ వార్డులో పర్యటించి చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలు, బాలింతలతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, సిబ్బంది సహాయ సహకారాలు గురించి ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సతీమణి అనూష ఆప్యాయంగా పలకరించడంతో గర్భిణీ స్త్రీలు బాలింతలు సంతోషం వెలిబుచ్చారు.

## కళ్యాణ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 6 (మేజర్ న్యూస్):** కురుపాం మండలంలో ధర్మలక్ష్మీపురం గ్రామానికి చెందిన బిడ్డిక రామరావు, జయలక్ష్మీ దంపతులు ఆహ్వానం మేరకు బిడ్డిక వారి కల్యాణ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులు చి. వినోద్ కుమార్, అనూరాధ లను ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి, మరియు మాజీ శాసనసభ్యులు నిమ్మక జయరాజు లు ఆశీర్వదించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, నాయకులు ప్రదీప్, విప్లవ కుమార్, నరేష్, తమ్మయ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## మండలానికి వరి విత్తనాలు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 6 (మేజర్ న్యూస్):** ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన వరి విత్తనాలు మండలానికి వచ్చాయని మండల వ్యవసాయ అధికారి సిహెచ్. ప్రసాద్ తెలిపారు. ఈమేరకు వరి విత్తనాలు 1578 క్వింటాలు మండలానికి కేటాయించారనీ అన్నారు. ఆర్ జె ఎల్ 2537 రకం 757 క్వింటాలు, ఎం టి యు 1064 -179 క్వింటాలు, ఎంటీయు1121-168 క్వింటాలు, ఆర్ ఎన్ ఆర్ 15048-316 క్వింటాలు ప్రస్తుతానికి వచ్చాయని తెలిపారు. ఈ మేరకు గిరిజన రైతులకు విత్తనాలకు 90 శాతం రాయితీ ఇస్తున్నారన్నారు. రైతులు రైతుసేవా కేంద్రాలలోరిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.

## జిల్లా పోలీసు శాఖలో మానసిక, శారీరక, ఆరోగ్యం పెంపొందించడానికి యోగాంధ్రా: ఎస్పీ మాధవ్‌రెడ్డి





**పార్వతీపురం, జూన్ 06, మేజర్ న్యూస్ :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ మే 21 నుంచి జూన్ 21 వరకు "యోగాంధ్ర" పేరుతో నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా, ఈ రోజు ఉదయం పార్వతీపురం మండలం,నర్సిపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు పోలీసు శాఖలో మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందించడానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆద్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ముఖ్యాతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు శ్రీనివాస రావు, యోగ శిక్షకులు ఈ.వి. శ్రీనివాస రావు పర్యవేక్షణలో పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు మహిళా పోలీసులు కలిసి సుమారు 500 మంది పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుంచి జూన్ 21 వరకు "యోగాంధ్ర" పేరుతో నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా, ఈరోజు "యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నేడు ఈ యోగా కార్యక్రమంలో కలెక్టర్ నేను ఇతర ఉన్నతాధికారులు,సిబ్బంది పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. సుమారు 500 మందితో నేడు యోగాంధ్ర లో పాల్గొనడం ఆనందంగా ఉంది, పోలీసు వృత్తిపరంగా అనేక ఒడుదుడుకులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఒత్తిడితో కూడుకున్న ఈ ప్రయాణం లో యోగాను దైనందిక జీవితంలో భాగం చేసుకోవాలని, ఆనందం, ఆరోగ్యం యోగాతోనే సాధ్యం, యోగా సాధన ఒత్తిడి, ఆందోళనల నుండి ఉపశమనం కలిగించి, ప్రతి ఒక్కరూ మానసికంగా, భౌతికంగా దృఢంగా ఉండటానికి సహాయపడుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ తన జీవనశైలిలో కొంత సమయం పాటు యోగా ను ఒక భాగంగా చేసుకోవాలనన్నారు. భావితరాలు కూడా యోగా యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలనన్నారు. అదేవిధంగా ప్రదానమంత్రి వర్యులు యోగాను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసేందుకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న, విశాఖపట్నంలో నిర్వహిస్తున్నారని,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పాలని, ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంకల్పమని, ఈ కార్యక్రమంలో ప్రజలు యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, మాట్లాడుతూప్రతీ రోజు యోగా చేయడం వల్ల అనారోగ్య సమస్యలను జయించవచ్చున్నారు. యోగా స్వయంగా చేయడంతో పాటు మరో పది మందికి యోగాపై ప్రేరణ, ఆసక్తి కలిగించాలని కలెక్టర్ కోరారు. మన శరీరంతో ఆత్మ సంయోగం చెందడమే యోగా ప్రక్రియని తెలిపారు. యోగాలో కొన్ని ప్రక్రియల వల్ల మనసు సంతోషంగా ఉంటుందన్నారు. యోగా వల్ల బుద్ధి, మనసు మన అధీనంలో ఉంటాయని పేర్కొన్నారు. కనీసం రోజుకు పదిహేను నిముషాలైనా యోగా చేయాలని సూచించారు. అనంతరం యోగ గురువు పి. శ్రీనివాసరావు, యోగ శిక్షకులు ఈ.వి. శ్రీనివాసరావు గార్లని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి గార్లు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను వారికి అందజేసారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అదేసాలమేరకు ఈ రోజు ఉదయం పాలకొండ సబ్ డివిజన్ పోలీస్ అధికారి రాంబాబు గారు అధ్వర్యంలో పాలకొండ సర్కిల్ పోలీసులు, పాలకొండ లోని జెడ్పీ స్కూల్ నందు, చినమేరంగి, ఎల్విన్పేట సర్కిల్ పోలీస్ వారు కురుపాం నందు, కంట్రోల్ రూమ్, డీటీసీ అధికారులు,సిబ్బంది వారి పరిధిలో యోగాంధ్రా కార్యక్రమం నిర్వహించి, యోగా యోగాసనాలు అభ్యసించారు.. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురానా, ఏఆర్ డిఎస్పి థామస్ రెడ్డి, ఎస్పీ సిఐ రంగనాథం, సీసీఎస్ సీఐ అప్పారావు, సోషల్ మీడియా సిఐ శ్రీనివాసరావు, ఏఆర్ ఆర్ఐలు రాంబాబు, నాయుడు, శ్రీనివాసరావు, పార్వతీపురం రూరల్ సిఐ గోవిందరావు, సాలూరు పట్టణ సిఐ అప్పలనాయుడు, యోగ గురువు పి. శ్రీనివాసరావు, యోగ శిక్షకులు ఈ.వి. శ్రీనివాసరావు, ఎస్ఐలు, ఆర్ఎస్సైలు, ట్రైనీ ఎస్సైలు, మరియు సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడి దూరం



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 6 (మేజర్ న్యూస్):** యోగాతో మానసిక ఒత్తిడి నుంచి దూరం అవ్వచ్చనీ చిన్న మేరంగి, ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి.వీ.తిరుపతి రావు,బి.హరి లు ఆకాంక్షించారు. మే 21 నుంచి జూన్ 21 వరకు జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఎల్విన్ పేట, చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ లు టీవీ.తిరుపతిరావు, బి. హరి ఆధ్వర్యంలో కురుపాం సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న గ్రౌండ్లో శుక్రవారం ఉదయం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చినమేరంగి సీఐ తిరుపతి రావు,హరి లు మాట్లాడుతూ, ప్రతిరోజు యోగ చేయడంతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయటంతో మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతులుగా ఉంటారని పిలుపునిచ్చారు. ఎల్విన్ పేట, చినమేరంగి పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిదిలోని కురుపాం, నీలకంఠపురం, ఎల్విన్ పేట, జియ్యమ్మవలస, చినమేరంగి, గరుగుబిల్లి పోలీసు స్టేషన్లల సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు, ట్రైని ఎస్ ఐలు పాల్గొని యోగా చేశారు. ప్రతిరోజు వ్యాయామంతో పాటు యోగా చేయటం ఆరోగ్యవంతులుగా ఉంటారని, యోగ యొక్క ప్రాముఖ్యతను శిక్షకులు బేత కృష్ణమూర్తి నాయుడు, బొద్దాపూ వసంతరావు, ఫిజికల్ డైరెక్టర్లు చంద్రమోహన్, రమేష్ లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐలు నారాయణ రావు, శివప్రసాద్, నీలకంఠ రావు ,రమేష్, ప్రశాంత్ కుమార్, ట్రైనీ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు జ్ఞాన సరస్వతి నిలయాలు



**పాలకొండ, జూన్ 6 (మేజర్ న్యూస్):** పౌర గ్రంథాలయ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు మన పాలకొండ శాఖా గ్రంథాలయం లో 40 రోజుల వేసవి శిబిరం ముగింపు శిక్షణా కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా నగర పంచాయతీ కమిషనర్ కె. రత్నం రాజ్ విచ్చేసి గ్రంథాలయాలు జ్ఞాన సరస్వతి నిలయాలు అని, పిల్లలలో పఠనా సామర్థ్యం అభివృద్ధి చెంది భవిష్యత్తులో ఉన్నతమైన వ్యక్తులుగా తయారు కావడానికి పుస్తక పఠనం అలవాటు అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అలాగే గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తాను అని చెప్పారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయలు యోగా గురువు . జనార్ధనరావు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని మంచి పాఠకులుగా ,రచయితలుగా ఆలోచనపరులుగా ఎదుగుతారని అన్నారు. గ్రంథాలయ ఇంచార్జి బబ్బురు గణేష్ బాబు పిల్లలకు జరిపిన వివిధరకాల జరిగిన పోటీలలో విజేతలకు బహుమతులు కమిషనర్ చేతుల ద్వారా అందజేశారు. వ్యాసరచన పోటీ లో శ్రీపాద,. ధరణి,. భరత్ కుమార్ , డ్రాయింగ్ పోటీలో . నిఖిల్, కార్తీక్, రోహిత్,మట్టి బొమ్మలు పోటిలో . లోహిత్, ఉదయ్, భార్గవ్, ఖో ఖో ఆటలపాటిలో ఉదయ్, గణేష్,భార్గవ్ గెలుపొందారు. చిత్ర లేఖనం ఉపాధ్యాయుడు గొర్లె మురళి సహాయకుడు ఈశ్వర్ పాల్గొన్నారు. ఎక్కువ మంది పిల్లలు రీడర్స్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో కిషోరి వికాసంపై కార్యక్రమం



**గరుగుబిల్లి, జూన్ 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గరుగుబిల్లి (2) అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిషోరి వికాసం సమ్మర్ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం యొక్క ఆవశ్య కతను తెలియ జేసేందుకు కిషోర్ బాలికలతో సమావేశంను నిర్వహిం చారు. ఈసందర్భంగా జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ 11 సంవత్స రాల నుంచి 18 సంవత్సరాలు బాలికలకు విద్య ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వావ లంబనను మెరుగు పరచడమే ఈకార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. కిషోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, అదేవిధంగా ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికార దిశగా వేసే అడుగులకు చేయూతను ఇద్దామని పేర్కొన్నారు. రక్తహీనత నివారణే ధ్యేయంగా గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికా హారమును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## అయోధ్యలో పాలకొండ చిన్నారుల నృత్యాలు



**పాలకొండ, జూన్ 6, మేజర్ న్యూస్:** అయోధ్యలో భారతీయ సంస్కృతి నృత్య శిక్షణలయం ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం వైభవంగా ఆకట్టుకున్నది. అయోధ్యలో ఈ చిన్నారుల నృత్యాలు... భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి భక్తులు తన్మయత్వం చెందారు. శ్రీనివాస కళ్యాణం తో పాటు రామాయణం హనుమాన్ చాలీసా లాంటి ఎన్నో నృత్యరూపకాలు ప్రదర్శించటం జరిగింది. భారతీయ నృత్య శిక్షకులు నివేదిత శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది.

## బొబ్బిలి పట్టణ అభివృద్ధికి సహకరిస్తాం: రవీంద్ర



**బొబ్బిలి, జూన్ 06: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణ అభివృద్ధి కి తమ వంతు సహయ సహకారం అందిస్తామని విశాఖ రీజనల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమీషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వి. రవీంద్ర తెలిపారు. బొబ్బిలి పురపాలక సంఘం నకు శుక్రవారం సాధారణ విజిట్ చేయగా, వారిని బొబ్బిలి పురపాలక సంఘ గౌరవ చైర్ పర్సన్ ఆర్. శరత్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి, బొబ్బిలి పట్టణాభివృద్ధి గురించి, పురపాలక నిధుల కొరత గురించి మరియు ఇతరములు అంశములు గురించి కూలంకుషాముగా చర్చించారు. అందుకు ఆయన బొబ్బిలి పట్టణాభివృద్ధి కి తనవంతు సహాయ సహకారాలని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

### విజేతలకు బహుమతులు అందజేత



**గరుగుబిల్లి, జూన్ 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవివిజ్ఞాన శిబిరము కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగముగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతు లను అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా శు క్రవారం విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈమేరకు ఉయ్ లవ్ రీడింగ్ లో భాగముగా వ్యాకరణ పోటీలను నిర్వహించారు. అదేవిధంగా క్రీడాపోటీల్లో భాగంగా చదరంగం, క్యారంబోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. అదే విధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించామని ఈసందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు కార్యక్రమంను నిర్వహించడం జరిగింద దన్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. సంవత్సరాలు బాలికలకు విద్య ఆరోగ్యం భద్రత ఆర్థిక స్వావ లంబనను మెరుగు పరచడమే ఈకార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. కిషోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, అదేవిధంగా ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికార దిశగా వేసే అడుగులకు చేయూతను ఇద్దామని పేర్కొన్నారు. రక్తహీనత నివారణే ధ్యేయంగా గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికా హారమును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## ముగిసిన వేసవి శిక్షణ తరగతులు



**బాడంగి, జూన్ 6, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు బాడంగి గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు 40 రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ తరగతులు బాడంగి గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్, పింద్రంగివలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవిబాబు ఆధ్వర్యంలో జరిగాయి. విద్యార్థులకు మ్యాథ్స్ ట్రిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ బేసిక్స్, పేపర్ క్రాఫ్ట్, చేతిరాత శిక్షణ, మానవతా విలువలు, పబ్లిక్ స్పీకింగ్ వంటి అంశాలు బోధించడంతోపాటు ఆటపాటలు, "చదవడం మాకిష్టం" కార్యక్రమాలతో పాఠ్యేతర చైతన్యాన్ని కలిగించారు. ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ శ్రీనివాసరావు, ఎమ్మార్వో సుధాకర్, మండల విద్యా శాఖాధికారి రాజేశ్వరి, ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీలత, విస్తరణ అధికారి సూర్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్పంచ్ కండి రమేష్ మాట్లాడుతూ, "గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి చర్యలు అభినందనీయం" అన్నారు. ఎంపీటీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ వనరులను బాగా వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మార్వో సుధాకర్, "ఇంత విస్తృతంగా శిక్షణ తరగతులు నిర్వహించటం అభినందనీయం" అని అన్నారు. విద్యాశాఖాధికారి రాజేశ్వరి, "వేసవి సెలవుల్లో పిల్లలు ఇలా గ్రంథాలయాన్ని ఆశ్రయించటం పాజిటివ్ సంతృప్తికర పరిణామం" అని పేర్కొన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మెమెంటో మరియు దుస్తులుతో సత్కరించగా, తరగతుల్లో హాజరైన 120 మంది విద్యార్థులకు స్టీల్ బాక్స్‌లను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు నూతన జ్ఞానం, నైపుణ్యాలను అందించడంలో ముఖ్యపాత్ర వహించింది.

## రావివలస స్మశాన వాటికలో శివుని విగ్రహం ఆవిష్కరణ



**గరుగుబిల్లి, జూన్ 6, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావివలస గ్రామంలోని స్మశాన వాటికలో హెల్ రైడర్స్ యూత్ సభ్యులు నిర్మాణం చేపట్టిన శివుని విగ్రహము ప్రతిష్ట కార్యక్రమమును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు గ్రామంలో ని స్మశాన వాటికలో శివుని విగ్రహ మును ఏర్పాటు చేయాలని ఇటీవల హెల్ రైడర్స్ యూత్ సభ్యులు నిర్ణ యించుకున్నారు. ఈనేపథ్యంలో స్మశాన వాటికలో శివుని విగ్రహ నిర్మాణ పనులు పూర్తికావడంతో అర్చకులు ఎర్ల వెంకటగణపతి రావుశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమంను చేపట్టారు. ఈకార్యక్రమంలో హెల్ రైడర్స్ యూత్ సభ్యులు హేమసాగర్, తేజ, సంతోష్, నరేష్, కాళీనాయుడు, పురుషోత్తం,పవన్, తిరుమల, కృష్ణవంశీ, ముకుంద, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జుగా సర్వేను పూర్తి చేయాలి



**సీతంపేట జూన్ 6 మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఎ పరిధిలోని ఎంపిక చేసిన గ్రామాల్లో పీఎం జుగా సర్వేను జూన్ 13వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఐటిడిఎ పరిధిలోని 17 మండలాల ఎంపిడీవోలతో సమావేశం నిర్వహించారు. పీవో మాట్లాడుతూ ప్రతీ మండలంలోని సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే చేయించాలని అన్నారు. ఆన్ లైన్ సర్వే కాబట్టి తప్పులు లేకుండా సక్రమంగా సర్వే చేయాలని అన్నారు. లబ్ధిదారుల అన్ని వివరాలను సర్వేలో నమోదు చేయాలన్నారు. సర్వేను వేగవంతం చేసి పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఎంపీ డిఓ బిబి మిశ్రా తో పాటు ఎంపిడీవోలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే జోన్ కళ సాకారం చేసింది కూటమి ప్రభుత్వమే : డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున



**చీపురుపల్లి, జూన్ 6 మేజర్ న్యూస్:** దశాబ్దాల కాలంనాటి విశాఖ రైల్వే జోన్ కల కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సాకారమయ్యిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు జీఎంను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడడం హర్షణీయమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రపై ఎన్డీఏ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్లే ఇది సాధ్యమైందని, రూ.150 కోట్ల నిధులు కూడా కేటాయింపు చేశారని చెప్పారు. రైల్వే జోన్ ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, అవసరమైన ప్రాంతాలకు రైళ్లను నడిపే సౌలభ్యం ఉంటుందన్నారు. రైల్వే స్టేషన్లు అభివృద్ధి, స్టేషన్లో రైళ్ల నిలుపుదల సదుపాయం కల్పించడం వంటి అంశాలు మెరుగవుతాయన్నారు. రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదపడుతుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. విశాఖ రైల్వే జోన్ విషయంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు

## విశాఖ రైల్వేజోన్‌కు జీఎంను నియమించడంపై తెదేపా హర్షం



**పూసపాటిరేగ, జూన్ 6, మేజర్ న్యూస్:** విశాఖపట్నం రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ గా సందీప్ మాదూర్ నియమిస్తూ రాష్ట్రపతి గెజిట్ ఉత్తర్వులు లో పేర్కొనడం శుభ పరిణామమని మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పూసపాటిరేగ తెదేపా పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ గా గుంటూరు గుంతకల్ విజయవాడ ను కలుపుతూ ఏర్పాటు కు అడుగుల పడడం శుభపరిణామన్నారు. అందులో భాగంగా విశాఖ రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ గా సందీప్ మాదూర్ లో నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ఉత్తర్వులలో కూడా పేర్కొనడం హర్షనీయమన్నారు. ఈ రైల్వే డివిజన్ ఏర్పాటు కు 52 ఎకరాలు సమకూర్చగా, 149 కోట్లు ఖర్చు అవుతుందని రైల్వే అధికారుల అంచనా వేసినట్లు బంగార్రాజు గుర్తు చేశారు. 12 అంతస్థల భవంతులలో రైల్వే డివిజన్ కార్యకలాపాలు చేపట్టేందుకు సన్నాహాలు చేయడమే తరువాయే అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం హామీలలో రైల్వే డివిజన్ విశాఖపట్నంకు రావడం ఈ ప్రాంత అదృష్టంగా భావిస్తున్నట్లు బంగార్రాజు స్పష్టం చేశారు. డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు ఏర్పడడంతో పాటు రవాణా సదుపాయాలు మెరుగుపడతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందన్న ధీమాను బంగారు రాజు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చిన్నం నాయుడు, శంకర్రావు, జగన్నాథం, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సందర్శించిన డిపిఎమ్ఓ



**సీతానగరం జూన్ 6 మేజర్ న్యూస్:** మండలం పెద భోగిలి గ్రామంలో శుక్రవారం 104 ద్వారా అందిస్తున్న వైద్యురాన్ని వైద్య శిబిరాన్ని డిపిఎమ్ఓ డాక్టర్ రఘు సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందిస్తు అందిస్తున్న రోగులకు అందిస్తున్న సేవలు కోసం అడిగి తెలుసుకున్నారు అలాగే బిపి షుగరు విషయాల కోసం అడిగి తెలుసుకుని చికిత్సలందించాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారి పి ఉషారాణి సూపర్వైజర్ శర్మ వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు రోగులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు



**గరుగుబిల్లి, జూన్ 6, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో పలుచోట్ల శుక్రవారం విద్యుత్ శాఖకు సంబం ధించిన అభివృద్ధి పనులు చేపట్టా రు.పలుచోట్ల విద్యుత్తు స్తంభాలకు సంబంధించిన వైర్లు ఎత్తులో లేని కారణంగా భారీ వాహనాలు వెళ్లే సమయంలో ఇబ్బందులు ఎదుర వుతున్న నేపథ్యంలో ఈఅభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని మండల విద్యుత్ శాఖ ఏ ఈ బడే శ్రీనువాసనాయుడు తెలి పారు.అభివృద్ధి పనులు చేపట్టేందు కు ఉన్నతాధికారుల నుంచి అను మతి రావడంతో పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల పరిధిలో పలుచోట్ల విద్యుత్ వైర్లను సరి చేయడంతో పాటు విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైన్ లకు ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించడం జరిగిందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు.

## బాడంగి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



**బాడంగి, జూన్ 6, మేజర్ న్యూస్:** బాడంగి మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు బొబ్బిలి నియోజకవర్గ సభ్యులు ఆర్. వి. ఎస్. కె. కె. రంగారావు (బేబీనాయన) మరియు బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే శ్రీ తెంటు లక్ష్మ నాయుడు పాల్గొని ప్రజలతో సాన్నిహితంగా మమేకమయ్యారు. ముందుగా, బాడంగి గ్రామంలో ఏర్పాటు చేసిన లిఖిత ఎంటర్‌ప్రైజెస్ (విత్తనాలు మరియు పురుగుల మందుల దుకాణం) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు, వ్యాపార యాజమాన్యాన్ని అభినందిస్తూ గ్రామీణ రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించాలనీ, నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందుల వినియోగం ద్వారా దిగుబడి పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని వారు అన్నారు.అనంతరం, తెంటు వలస గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కాశి విశ్వేశ్వర సాహిత విశాలాక్షి ఆలయ ప్రతిష్ఠా మహెూత్సవం సందర్భంగా ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసిన వారు, స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి కోసం అందరూ కలిసి ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు గ్రామస్తుల ఉత్సాహభరితంగా పాల్గొనడం తో ఎంతో భక్తిశ్రద్ధలతో సాగాయి. ప్రజల సమస్యలు, అభిప్రాయాలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ చైర్మన్,ఎమ్మెల్యే , బుడాచైర్మన్ లు ముగ్గురు నేతలు ఈ సందర్బంగా పలువురు గ్రామస్తులతో మాట్లాడారు.

### ఘనంగా ముగిసిన గ్రంధాలయ

# వేసవి శిక్షణా తరగతులు



**లక్కవరపుకోట, జూన్ 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గల ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో వాసవి సందర్భంగా నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలు శుక్రవారం తో ముగిసాయి గత కొన్ని రోజులుగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పలు విషయాల్లో శిక్షణ ఇచ్చినట్లు గ్రంథాలయ శాఖ అధికారిని మేరీ నిర్మల తెలిపారు ఈ సందర్భంగా శిక్షణ పొందిన వారికి పలు పోటీలు నిర్వహించి బహుమతులు వేసవి శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం లో భాగంగా ఈ రోజు అగ్రికల్చర్ అసిస్టెంట్ రాము టీచర్ నరేంద్ర పాల్గొని విద్యార్థుల కి పలువిషయాలలో అవగాహనా కల్పించారు గ్రంథాలయమైనదో విజ్ఞాన బండాగారమని ఈ గ్రంథాలయంలో అనేక పుస్తకాలు విద్యార్థులకు పనికొచ్చే ఉన్నాయని చదువుకొని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు పోటీ పరీక్షలకు ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొన్నరు, ఈ కార్యక్రమం లో, గ్రంథాలయ అధికారి బి. మేరీ నిర్మల, పాఠకులు పాల్గొన్నారు.

## కర్మాగార యజమానులు సామాజిక కార్యక్రమాలు చెయ్యాలి : ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూన్ 06: మేజర్ న్యూస్:** కర్మాగారాలు నెలకొల్పిన యజమానుకు ప్రజాప్రయోజన కోసం సామాజిక కార్యక్రమాలు చెయ్యాలని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.శుక్రవారం హిరా మెల్టస్ సౌజన్యతో ఇందిరమ్మ కాలనిలో నిర్మించిన కమ్యూనిటీ భవనం ను ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల అవసరార్థం ఇలాంటి కార్యక్రమాలను కర్మాగార యజమానులు నెలకొల్పడం అభినందించాల్సిన విషయమన్నారు.ఈవిషయంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో ఉన్న హిరా మెల్టస్ కర్మాగారం ముందు వరుసలో ఉందన్నారు.ఇందిరమ్మ కాలనీ వెనుకబడిన ప్రాంతమని ఈప్రాంతంలో ఇలాంటి ఒక కార్యక్రమం చేబట్టడం పట్ల హిరా కంపినీ ఆయన అభినందించారు. అనంతరం కమ్యూనిటి హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. ఈకార్యక్రమం లో చైర్మన్ ఆర్.శరత్ కుమార్.పట్టణ టిడిపి అధ్యక్షులు జి.శ్రీనివాసరావు ,మండల టిడిపి అధ్యక్షులు వి.సత్యనారాయణ, హిరా కారాగార ఈడి ఆశోక్ కుమార్ దాస్ , హెచ్ షాక్.ఆర్ పి. శ్రీనివాసరావు, శర్మ , కాలనీపెద్దలు పాల్గొన్నారు.

## దుర్వాసన బాబోయ్ దుర్వాసన



**మెంటాడ, జూన్ 6, మేజర్ న్యూస్:** మండలంలోని బిరసాడవలస గ్రామంవద్ద ఆర్ అండ్ బీ రోడ్డు అనుకొని ఉన్న విజయనగరం అచ్చర్స్ వచ్చిన దుర్వాసన వల్ల అక్కడ ఉన్న గ్రామ ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు కోళ్లఫారాన్ని అక్కడ్నుంచి తొలగించాలని పట్టుబడుతూ ఆ గ్రామం సర్పంచ్ విరు నాయుడు జనసేన సీనియర్ నాయకులు సబ్బవరపు రాజశేఖర్ బిరసాడ వలస ప్రజలు సమీపన కోళ్లఫారం ఎదుట ఆందోళన చేపట్టారు. తొలగించేవరకూ ఇక్కడ్నుంచి కదిలేది లేదని తెగేసిచెప్పారు. అక్కడే టెంట్లు వేసుకుని బైఠాయించారు. వారికి వైయస్సార్సీపి వైస్ ఎంపీపీ దుర్గ సీనియర్ నాయకులు అచ్యుతరావు టిడిపి మాజీ ఎంపీటీసీ మన్నిపురి రామచంద్ర, టిడిపి సీనియర్ నాయకులు సతివాడ నారం నాయుడు కూటమి నేతలు మద్దతు తెలిపారు.బాధితులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మెంటాడ వైస్ ఎంపీపీ దుర్గ మాట్లాడుతూ ఐదేళ్ల క్రితం ఇక్కడ ఏర్పాటైన కోళ్లఫారం స్థాయితో పాటు స్థానికులకు కష్టాలు పెరిగాయి. భరించలేని దుర్గంధంతో బిరసాడవలస ఎస్టీ వాసులు సహజీవనం చేస్తున్నారు. రాన్రానూ కంపు పెరగడం, యాజమాన్యం పట్టించుకోకపోవడంతో వారుతో ఉదయాన్నే అక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టారుఆని. బాధితులకు సంఘీభావం తెలుపుడానికి వచ్చాముఅన్నారు. ఈ విషయం తెలిసి ఈ కోళ్లఫారం ప్రత్యక్ష, పరోక్ష బాధిత గ్రామాలైన గదబవలస, కైలాం,జయతి నుంచి కూడా బాధితులు అక్కడకు చేరుకుని ఆందోళనకారులతో కలసి నినాదాలు చేశారు. ఈ కోళ్లఫారం వ్యర్థాలను గుంతలోకి తరలిస్తున్నప్పటికీ దాని ఊట వల్ల గుంతను ఆనుకొని ఉన్న పంట దెబ్బతింటోందని వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట దిగుబడిపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భరించలేని దుర్గంధంతో పిల్లలు, పెద్దల ఆరోగ్యం దెబ్బతింటోందని అన్నారు. అలాగే, కోళ్లఫారం ఊట చేరి పంట పొలాల్లో నాశనం అవుతున్నా పొలంలో పనిచేస్తున్న రైతులకు వ్యాధులకు గురవడం జరుగుతుందని గ్రామంలో ప్రజలు పంట పొలాలకు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. దగ్గర్లోని అనంత సాగరంలోని చేపలు చనిపోతున్నాయని ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు రాకోటి రాములు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## రైల్వే జోన్ కు జనరల్ మేనేజర్ నియమించడం శుభ పరిణామం



**అచ్యుతాపురం, జూన్ 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఈరోజు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వ హయాంలో సర్వ వేగంగా ఏర్పాటులో జరుగుతున్నాయి, రైల్వే జోన్ తొలి జనరల్ మేనేజర్ గా సందీప్ మాధుర్ నియమించడం శుభ పరిణామం అని, ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాంధ్ర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, పనులు, పరిపాలన అనుమతులు వేగవంతం అయ్యేందుకు ఈ నియామకం ఎంతో దోహదపడుతుందని, రైల్వే జోన్ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రైల్వే కార్యకలాపాలను వేగవంతంగా పురోగతి చెందేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, గత ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం రైల్వే జోన్ నిర్లక్ష్యం చేయడం వలన పనులు ఆలస్యం అయ్యాయని, జోన్ కు అవసరమైన 54 ఎకరాల భూములు కూడా అప్పటి ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి ఉత్తరాంధ్రకు తీవ్రమైన అన్యాయం చేసిందని, రైల్వే జోన్ ఏర్పాటుతో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల అభివృద్ధి చెందడంతో పాటు రైల్వే ఆపరేషన్ లో కూడా సమర్థత పెరుగుతుందని, అయినప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా పక్కన పెట్టేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో ముడసరిలోవలో స్థలం కేటాయించి పనులు వేగవంతం కోసం ఎంతో కృషి చేసిందని, 149 కోట్ల వ్యయంతో తొమ్మిది అంతస్తుల రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణం కూడా జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ప్రధానమంత్రి మరియు రైల్వే శాఖ మంత్రితో పలు దఫాలుగా చర్చలు జరిపి రైల్వే జోన్ నిర్మాణం సర వేగంగా జరిగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, గత 12 నెలల కాలంలో 75 వేల కోట్ల నేషనల్ హైవే ప్రాజెక్టులు, 72,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని, విశాఖ రైల్వే జోన్ పై త్వరలో డిజిట్ నోటిఫికేషన్ వచ్చేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు.

## బజార్ కాదు.. మారుతీ నగర్ జంక్షన్ రోడ్డే..!



**నరసన్నపేట, జూన్ 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని మారుతి నగర్ జంక్షన్ వద్ద రోడ్డుకు ఇరువైపులా తోపుడుబళ్లపై వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని, స్థానిక వీధివాసులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం సమయాలలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందని స్థానికులు తెలియజేశారు. రోడ్డంతా ఆక్రమించుకొని వ్యాపార నిర్వహణ పేరిట వాహనదారులకు ప్రయాణికులకు ఇబ్బందులు గురి చేయడం ప్రతినిత్యం కొనసాగుతుందని, ట్రాఫిక్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని పట్టణవాసులు వాపోతున్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి పాత బస్టాండ్ జంక్షన్ వరకు రోడ్లను ఆక్రమించుకుని ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్న వారిపట్ల పోలీసులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాయితీపై మొక్కలు పంపిణీకి సిద్ధం

### ఉద్యానవన శాఖ అధికారిణి భాను పుష్ప



**రావికమతం, జూన్ 6, మేజర్‌న్యూస్:** ఉద్యానవన శాఖ ద్వారా రాయితీపై వివిధ రకాల పండ్ల మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఉద్యానవన శాఖ అధికారిణి భాను పుష్ప శుక్రవారం తెలిపారు. అనకాపల్లి ఉద్యానవన క్షేత్రంలో కొబ్బరి 45 వేల మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఒక్కొక్క మొక్కకు 90 రూపాయలు చెల్లించిలని ఆమె చెప్పారు అలాగే మామిడి 15 వేలు మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఒక్కొక్క మొక్క 45 రూపాయలు రైతు చెల్లించాలని తెలియజేశారు. జీడి మామిడి 8500 అందుబాటులో ఉన్నాయని భాను పుష్ప తెలిపారు ఒక్కొక్క మొక్క 40 రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. అనకాపల్లి ఉద్యానవన శాఖ క్షేత్రములో మొక్కలను తీసుకున్న రైతులకు పండ్ల తోటలు విస్తరణ పథకంలో ప్రభుత్వ రాయి తి మంజూరు అవుతుందని ఆమె స్పష్టం చేశారు. మొక్కలు కొనుగోలు సమయంలో రైతులు వారి బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జెరాక్స్ కాపీలను అందజేయాలని వివరించారు.

## దేవరాపల్లి లో గాలివాన బీభత్సం

### – విరిగిన చెట్లు విద్యుత్ స్తంభాలు



**దేవరాపల్లి, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిలకింతాడలో శుక్రవారం మధ్యాహ్నం గాలివాన బీభత్సం సృష్టించింది. దట్టమైన ఈదురుగాళు , ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో రోడ్లు జలమయమయ్యాయి. ఉదయం ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు ఈ వర్షంతో కాస్త ఉపస మనం పొందారు. తిమిరాంలో మండలంలోని తిమిరాం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఈదురుగాలితో బీభత్సమైన వర్షం కురిసింది. ఈ గాలి వర్షానికి రహదారిపై చెట్లు విరిగి పడిపోయాయి. అలాగే ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యుత్ స్తంభం నేలకొరిగిపోయింది. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక సచివాలయ సిబ్బంది స్పందించి గ్రామ ప్రజలకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మలేరియా మహమ్మారిని తరిమి కొడదాం




**మునగపాక, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ గ్రామంలో మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అతిథిగా పాల్గొనిమాట్లాడుతూ. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే రోగాలు దరిచేరవు అన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ విమలగిరి మాట్లాడుతూ నిల్వ పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ముట్టుకోకూడదని, ఇంటి పరిసరాల్లో చెత్తా చెదారాలు, మురుగునీరు లేకుండా చూసుకోవాలని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మండల పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ విమలగిరి, సిహెచ్ఓ ఆర్ దేవకాంత, సూపర్వైజర్లు నాగేశ్వరరావు, సీతా మహాలక్ష్మి, ఎంఎల్ హెచ్పి యామిని ప్రియాంక, దుర్గ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో 400 మందితో యోగా కార్యక్రమం



**నర్సీపట్నం, జూన్ 6, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర -2025 కార్యక్రమంలో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర అధ్యక్షతన శుక్రవారం ఉదయం స్థానిక శారదా నగర్ నలంద పాఠశాల ప్రాంగణములో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు, కుటుంబ సభ్యులు, బాల బాలికలతో కలిసి సుమారు 400 మందితో యోగా కార్యక్రమం, యోగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు ఉదయం 6 గంటలకే చేరుకొని యోగా సాధన నేర్చుకోవడానికి ఉత్సాహం చూపించారు.. యోగా గురువు రాయపురెడ్డి శ్రీనివాసరావు , ఆయుష్ వైద్యులు యశోదా దేవి మరియు వారి సిబ్బంది యోగా సాధన శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది, వార్డు సచివాలయల సిబ్బంది, మహిళా ఉద్యోగులు, మెప్మా టౌన్ మేనేజర్ రమా దేవి, రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యతేజ కళాశాలకు రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డులు



**పలాస, జూన్ 6, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని కాశీబుగ్గ సూర్యతేజ జూనియర్ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులకు ఒకే విద్యాసంవత్సరంలో రాష్ట్రస్థాయి ఐదు ప్రతిభా అవార్డులు లభించాయని కళాశాల కరస్పాండెంట్ దానేటి పద్మజ కామేశ్వరరావులు శుక్రవారం తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధికంగా 989 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన బైపిసి విద్యార్థిని గొట్టావు ప్రియాంకకు మొదటి స్థానంలో రాగా, 978 మార్కులు సాదించిన బైపిసి విద్యార్థిని కొండగొర్రి పద్మజ, 975 మార్కులు సాధించిన హెచ్ఈసి విద్యార్ధిని కోనారి లక్ష్మీప్రియకు, 911 మార్కులు సాదించిన హెచ్ఈసి విద్యార్థి కొతి యుగంధర్ కు, 984 మార్కులు సాధించిన ఎంపిసి విద్యార్థిని హన్సికకు రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డులను బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించిందని తెలిపారు. గతంలో తమ కళాశాల నుంచి 215లో దట్టి పద్మజకు, 2016లో సవర జగన్నాథంకు, 2017లో సవర రవికుమార్ కు రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డులు లభించాయన్నారు. అయితే ఈ ఏడాది ఒకే విద్యాసంవత్సరంలో ఐదు ప్రతిభా అవార్డులు రావడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులుకు మంచి ఫేకల్టీ అందించిన అధ్యాపకులకు, కష్టపడి చదవిని విద్యార్థిని, విద్యార్థులకు, ప్రాత్సహించిన తల్లిదండ్రులకు దన్యవాదములు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు ఒక సామాన్య ప్రైవేటు కళాశాలలో విద్యనభ్యసించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభా అవార్డులు అందుకోవడం గొప్పవిషయమన్నారు. కష్టపడి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సహించేందుకు వారి ఫేక్సీలు ఏర్పాటు చేసి వారికి మరింతగా ఎప్పటికప్పుడు తమ కళాశాల ప్రోత్సహిస్తునే ఉంటుందన్నారు. నేటి విద్యార్థులు కూడా కష్టపడి చదవుకొని మంచి విజయాలు సాధించి మరిన్ని ర్యాంకులు తమ కళాశాలకు తీసుకురావాలని ఆమె కోరారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ



**ఆమదాలవలస రూరల్, జూన్ 6, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరాం రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం నుంచి సరఫరా వరి విత్తనాలను శుక్రవారం రైతులకు పంపిణీ చేశారు. రైతులకు ఖరీఫ్ సీజన్ కు కావలసిన అన్ని రకాల వరి విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై రైతు వద్దకే సరఫరా తెలిపారు. రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రంలో అందజేసి విత్తనాలను పొందాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ కు అనుకూలమైన విత్తనాలను రైతులు ఎంపిక చేసుకొని నాట్లు వేసుకోవాలన్నారు. రైతుల కోసం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. రైతు పెట్టుబడి సాయానికి త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మాజీ సర్పంచ్ గురుగుబెల్లి మోహనరావు, విఏఏ చిట్టి సత్య సాయి, రైతులు పాల్గొన్నారు.

## సింధూర జలసిరి పై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే




**పలాస, జూన్ 6, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రజల దాహార్తి తీర్చడానికి ఉద్దానం మంచినీటి పథకం ద్వారా పలాస మున్సిపాలిటీకి నీరు అందించాలని దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం లోపల మున్సిపాలిటీకి మంచినీరు అందించగలిగామని ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.సింధూర జలసరి ద్వారా ప్రస్తుతం పలాస మున్సిపాలిటీలో 60 శాతం మందికే నీరు అందుతుందని మిగిలిన వారికి కూడా నీరు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం పైప్ లైన్ ఉన్న దగ్గర 1774 వాటర్ ట్యాప్ కనెక్షన్స్ ఇచ్చామని ఇంకా 554 మందికి టాప్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులు తెలియజేశారు. సూదికొండ, రోటరీ నగర్, శివాజీ నగర్ మరియు మున్సిపాలిటీలో ఇంకా కొన్ని వార్డులకు సింధూర జలసిరి ద్వారా నీరందించడానికి 5 కిలోమీటర్ల పైప్ లైన్ వెయ్యాలని అధికారులు తెలియజేశారు. దానికి సంబంధించి ఎస్టిమేషన్స్ 1.5 కోట్లు అవుతుందని అధికారులు తెలియజేశారు. దానికి సంబంధించి ఇష్టమేషన్స్ రెడీ చేస్తే ఎమ్మెల్యే శిరీష గౌరవ మున్సిపల్ మంత్రిని అడిగి ఫండ్స్ తెచ్చేందుకు కృషి చేస్తానని చెప్పారు.అలాగే కిడ్నీ హాస్పిటల్ కి కూడా సింధూర జలసిరి ద్వారా నీటి సరఫరా చేయాలని ఎమ్మెల్యే అధికారులు ఆదేశించారు. కిడ్నీ హాస్పిటల్ కి నీరందించడానికి ఎస్టిమేషన్స్ రెడీ చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ.రంగ ప్రసాద్, ఉద్దానం ప్రాజెక్ట్ డిఇ ఆశాలత మున్సిపల్ ఇమ్యూనిటీస్ పాల్గొన్నారు.

.

## ఆకట్టుకుంటున్న సైకత శిల్పం



**ఆమదాలవలస రూరల్, జూన్ 6, మేజర్‌న్యూస్:** యోగాంధ్రలో భాగంగా విజయనగరం జిల్లా చింతపల్లి బీచ్ లో వేసిన సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. ఆమదాలవలస మండలం గాజులకొల్లివలసకు చెందిన సైకత శిల్పి గేదెల హరికృష్ణ యోగా గురించి వివరిస్తూ సైకత శిల్పం అందంగా తీర్చిదిద్దాడు. ఇసుకతో వేసిన సైకత శిల్పం పలువురిని ఆలోచింపజేస్తుంది. యోగాతో ఆరోగ్యం పొందవచ్చునని భావన, యోగాసనాలను వివరిస్తూ సైకత శిల్పం రూపొందించారు. ఈ సైకత శిల్పం శిల్పం పలువురుని ఆకట్టుకుంటుంది.

## ఘనంగా ప్రారంభంమైన శ్రీ పెంటపొలమ్మ అమ్మవారి సంబరాలు



**పలాస, జూన్ 6, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి పదోవార్డు పొందరవీధి లో వెలసియున్న శ్రీ పెంటపొలమ్మ అమ్మవారు జాతర మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఉదయం 4 గంటలకు అమ్మ వారికి మేలుకొలుపు,మంగళ స్నానం మరియు ప్రత్యేక పూజలు,అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.జంట పట్టణాలు మరియు పరిసర ప్రాంత భక్తులు గ్రామ దేవతను దర్శనం చేసుకున్నారు.అన్ని వీధుల కమిటీ సభ్యులు పగటి వేషాలు వేసి వీధిలోకి వెళ్లి సందడి చేశారు.అలాగే విచిత్ర వేషధారణ,స్టేజి వేషాలతో వీధులు కిట కిట లాడాయి. ఆలయం వద్ద భక్తి విభావరి ఏర్పాటు చేశారు.భక్తులకు ఇబ్బందులు రాకుండా కమిటీ సభ్యులు మెరుగైన సౌకర్యాలు కల్పించి జాగ్రత్తలు తీసుకున్నారు.నాలుగు రోజులు పాటు జరిగే జాతరలో అనేక పగటి వేషాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పెంట సంజీత్ కుమార్,రూప్ సుందర్, ఉమాకాంత్, శివ, షన్ముఖరావు, శివ,నాగరాజు, ంభగీరది,రాజేంద్ర,గిరి,విజయ్,నవీన్ తెలిపారు.

## గ్రంథాలయాలు జ్ఞానసరస్వతి నిలయాలు



**మెలియాపుట్టి, జూలై 6, మేజర్‌న్యూస్:** గ్రంథాలయాలు జ్ఞాన సరస్వతి నిలయాలని, పిల్లల్లో పఠనా సామర్థ్యం అభివృద్ధి చెంది భవిష్యత్తులో ఉన్నతమైన వ్యక్తులుగా తయారుకావడానికి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఎంఈఓ లు. ఎస్ దేవేంద్రరావు, ఎం పద్మనాభరావు అన్నారు. మెలియాపుట్టి శాఖా గ్రంథాలయంలో ఏప్రిల్ 28 నుంచి 40 రోజుల పాటు జరిగిన వేసవి శిబిరం ముగింపు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని విద్యార్థులు చిన్నప్పటినుంచే గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదివి ఉజ్వల భవిష్యత్తు సాధించాలని కోరారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జే.ఎస్ .ప్రతాప్, గ్రంథాలయ అధికారి అనురాధ, హేమలత, మణికంఠ ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



**మెలియాపుట్టి, జూన్ 6, మేజర్‌న్యూస్:** రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోం దని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. శుక్రవారం మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో విత్తనాలు, సబ్సిడీపై యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు అందుబాటులో సబ్సిడీతో కూడిన వరి విత్తనాలు, ఎరువులు, రైతులకు అవసరమైన యంత్ర పరికరాలు అందిస్తున్నారని అన్నారు. అలాగే త్వరలో రైతులకు రైతు భరోసా అందించడం జరుగుతుందన్నారు. రాయితీపై అందిస్తున్న వరి విత్తనాలను, యంత్ర పరికరాలు రైతుల సద్వి నియోగం చేసుకోవాలన్నారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఎస్ దానకర్ణుడు,కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్ట కు దేశం నేత విరాళం



**కొత్తూరు, జూన్ 6, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 2 నిర్వాసిత గ్రామస్తులు సంఘటితంగా నిర్మాణం చేసిన శ్రీ ఉమా కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి మెట్టూరు కు చెందిన దేశం నేత మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు ఇరవై వేల రూపాయలు విరాళం గా కమిటీ సభ్యులకు అందజేశారు. సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులు ఐకమత్యం తో విరాళాలు వేసుకొని ఉమా కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మిచడం విశేషం.ఐదవ తేదీనుండి ప్రారంభమైన భేరీ మూర్తులు గ్రామ ప్రదక్షణ తో ప్రారంభమైన ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ఆరవ తేదీ సుప్రభాత సేవా,వేద పారాయణం ,ప్రాతఃకాల అర్చనలు హోమములు విసిష్ట దర్శనం తో మూడు రోజుల కార్యక్రమాలు ముగియ నున్నాయి. ప్రతిష్ట కార్యక్రమాలు ముగిసిన తర్వాత నిత్య పూజలు కొనసాగు తాయని ఆలయ కమిటీ నిర్వాహకులు వెల్లడించారు.ప్రతిష్ట కార్యక్రమాలు అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విరాళం ఇవ్వడం పట్ల కమిటీ సంతోషం వ్యక్తం చేసింది.

## ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరములు



**నందిగాం, జూన్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయం లో శుక్రవారం నాడు వేసవి విజ్ఞాన శిబిరములో భాగంగా ముగింపు కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా నందిగాం మండలం తెలుగుదేశం పార్టీ యువనాయుకులు కొన్ని. సతీష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆక్రుడు. భాస్కర్, చంద్రకళ , కుర్మారావు , మట్ట . ప్రసాద్ , ప్రదీప్ ఉపాధ్యాయులు బొకర. ప్రకాశ్ మరియు లాయర్ కాంతారావు , గ్రంథాలయ అధికారి ఉదయ్ కిరణ్ అధ్యక్షతన ఈ యొక్క నలభై రోజుల వేసవి విజ్ఞాన శిబిరములో వివిధ పోటీలు నిర్వహణ చేపట్టిన సందర్భంగా విజేతలుగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమయపాలన, పుస్తక పఠనం, న్యూస్ పేపర్ రీడింగ్ బాల్యం నుంచే అలవర్చుకోవడం చాలా మంచిది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయకరాలు రాములమ్మ, స్థానికులు, 48 మంది విద్యార్థులు పాల్గొనారు.

## సి. ఎస్. ఆర్ నిధులతో సాగునీటి కాలువలు అభివృద్ధి



**మునగపాక, మే 6, మేజర్‌న్యూస్:** మండలం లో పాటిపల్లి గ్రామపంచాయతీలోని మంగళవరపు పేట సాగునీటి కాలువల అభివృద్ధికై స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో , ఐదు చానల్స్ మీద ఏర్పాటు చేసిన తలుపుల ఏర్పాటు చేయుటకు భూమి పూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఏషియన్ పెయింట్స్ సంస్థ ఏజీఎం మౌనిక్ చటర్జీ ప్రారంభించారు. సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, కూటమి నాయకులు టెక్కలి పరుశురాం, దొడ్డి శ్రీనివాసరావు, లు కూడాభూమి పూజ నిర్వహించారు.ఎషియన్ పెయింట్స్ కార్పొరేట్ సామాజిక బాధ్యత భాగస్వామ్యంతో, నీటి వనరుల పునరుద్ధరణ పథకంలో భాగంగా నిర్వహించబడింది. కూటమి నాయకులు మొల్లేటి సత్యనారాయణ, ఆడారి గోవిందరావు, ఆడారి జగన్నాధరావు, ఏవి సత్యనారాయణ, టెక్కలి పరశు రామ్, ఆవకాలవ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారి గణేష్, ఆడారి భాస్కరరావు,దాడి ముసిలినాయుడు, మల్ల కాళేశ్వర రావు, పాల్గొన్నారు.ఎషియన్ పెయింట్స్ అంబుజా ఫౌండేషన్ తరపున ప్రతినిధులు శ్రీజిత్ టి వి, మహేం ద్ర వాధ్వానీ, కె.అనిల్ కుమార్, ఉదయ్ భాస్కర్ చిత్రాడతో పాటు, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పారిశుద్ధ కార్మికుల బకాయిల చెల్లించకపోతే సమ్మె తప్పదు: సీటు నాయకులు

**లక్కవరపుకోట, జూన్ 6, మేజర్ న్యూస్:** పారిశుద్ధ కార్మికుల



జీతాలను సకాలంలో బకాయిలను సకాలంలో సకాలంలో చెల్లించకపోతే సమ్మె అనివార్యమని సీటు నాయకులు అన్నారు శుక్రవారం సీటు నాయకులు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులు ఎంపీడీవో ఎస్ అప్పారావును కలిసి తన సమస్యలతో కూడిన వింత పత్రాన్ని అందజేశారు పారిశుధ్య కార్మికులు గ్రీన్ అంబాసిడర్లుగా. పిలవబడుతున్న పంచాయతీ కార్మికుల బకాయి ఉన్న జీతాలు15 రోజుల్లోచెల్లించాలని అలాగేఇతరసమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలోవిధులుబహిష్కరించిసమ్మెలోకివెళ్లేందుకు సిద్ధముగా ఉన్నట్లు ఎం.పీ.డీ.కి ఇచ్చిన . వినతి పత్రం ద్వారా తెలియ జేసారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సురేష్ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దిల రమణ. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు మాట్లాడుతూపారిశుధ్య .కార్మికులకు సుమారు మూడు నెలల నుంచి ఆరునెలలుగాజీతాలుచెల్లించకపోతేకార్మికులు ఏమి తిని జీవించాలి వారి కుటుంబాలనుఎట్లాపోషించాలి పస్తులుండిఎన్నాళ్లుపనిచేయమంటారు అని అధికారులను ప్రశ్నించారు నెలలు తరబడి జీతాలు తీసుకోకుండా కేంద్రరాష్ట్రప్రభుత్వసంస్థల్లో పనిచేస్తున్న ఏ ఒక్క ఉద్యోగైన ఉన్నారా అలాగే ముఖ్యమంత్రిగానీ ఇతర మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీఎమ్మెల్సీలు గానిఎవరైనానెలలు తరబడి జీతాలు తీసుకోకుండా పనిచేస్తున్నారా ఉంటే చెప్పాలన్నారు ప్రజలఆరోగ్యరక్షణ కోసంగ్రామపరిశుభ్రతకోసంపర్యావరణ పరిరక్షణ కోసం వారి ప్రాణాలను ఆరోగ్యాలను పణంగా పెట్టి ప నిచేస్తున్నకార్మికులకుప్రజాప్రతినిధులుప్రభుత్వఅధికారులుసన్మానాలుచే యడం సాలువ్వలు కప్పడం వలనకార్మికులసమస్యలుపరిష్కారం కావుఅని కార్మికులసమస్యపరిష్కరించా లని అన్నారు. .ప్రతినెల 5వ తేదీలోపు మా జీతాలుచెల్లించాలి.కనీసవేతనం26000ఇవ్వలి ఉద్యోగ భద్రత కల్పించా లి.పి.ఎఫ్ /ఈ.ఎస్.ఐ అమలుచేయాలివాటితోపాటు ప్రమాదబీమా 10 లక్షలరూపాయలుఇవ్వాలి.పనిచేసిన ప్రతికార్మి కులకుగుర్తింపు కార్డుఇవ్వాలి. చనిపోయిన కార్మికునికి దహనఖర్చులు 15వేలరూపాయలు ఇవ్వాలి 7.పంచాయతీకి వచ్చే ఆదాయంతో కార్మికులజీతాలు ముడి పెట్టవద్దు నేరుగా ప్రభుత్వమేమా జీతాలుచెల్లించాలి?.సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికిసమాన వేతనంచెల్లించాలి. అక్రమతొలగింపులు రాజకీయ వేధింపులు ఆపాలిఎవరైనాకార్మికుడుచనిపోతే వారికుటుంబంలో ఒకరికి చనిపోయిన కార్మికుల యొక్క ఉద్యోగాన్ని ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .పారిశుద్ధ్యకార్మికులసంఘంమండల కార్యదర్శి.సి.హెచ్. అప్పారావు అధ్యక్షులు. జి కామేష్.జిల్లా కమిటీ సభ్యులు. ఎస్.వెంకటరమణ సిఐటియు.నాయకులు.టి.వెంకట్రావు.తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఆటల పోటీల్లో



**అచ్యుతాపురం, జూన్ 6, మేజర్‌న్యూస్:** శుక్రవారం ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా గతఏప్రిల్ నెల 28-4-2025నుండి06-06-2025వరకు గత 40 రోజులుగా పిల్లలకు వివిధ రకములైన ప్రోగ్రామ్స్ కండక్ట్ చేయడం జరిగినది ఈనెల నాలుగు ఐదు తారీఖుల్లోవివిధ స్కూల నుండి వచ్చిన విద్యార్థులకు విద్యార్థినులకు పోటీలు కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగినది వాటిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకుఈరోజు06-06-2025తేదీన స్థానిక అధికారులు చే బహుమతి ప్రధానం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్యుతాపురం మండలం విద్యాధికారి కృష్ణదేవరాయలు ఎం ఈ ఓ మరియు విశ్రాంతి ఉద్యోగిఎస్సై మల్లేశ్వర రావు ఇరువురు విచ్చేశారు ఎస్సై మాట్లాడుతూ ప్రతి సంవత్సరము కూడా ఇటువంటి స్కూల్ వేసవి సెలవుల్లో ఇలాంటి కార్యక్రమాలు చాలా చక్కగా నిర్వహించుచున్నారు అలాగే పిల్లలు కూడా ప్రతిరోజు చక్కగా వచ్చి చదువుకుంటున్నారు ఇందువల్ల నీకు కలిగిన ఉపయోగం ఏమిటి అని అడగగా ఓయ్ విద్యార్థి సెలవ దినాల్లో విచ్చలవిడిగా తిరగకుండా గ్రంథాలయాలకు వచ్చి చక్కగా చదువుకోవడానికి వీలుగా ఉంటుందని దానివల్ల మాకు ఎంతో ఉపయోగకరంగా వినియోగించుకున్నామని ఆ విద్యార్థి వివరించారు తదుపరి కృష్ణ దేవరాయలు మాట్లాడుతూఈ లైబ్రరీలో చాలా చక్కగా కార్యక్రమాలు ఇవే కాకుండా ప్రతి కార్యక్రమాన్ని కూడా స్థానిక లైబ్రేరియన్ నిర్వహించనున్నారు అంతేకాకుండా కాంపిటేటివ్ విద్యార్థులకు చక్కటి అవకాశాన్ని కల్పించి చదువుకోవడానికి కూడా ఆయన కృషి చేస్తున్నారు మేము కూడా ఇలాగే లైబ్రరీలో చదువుకొని విద్యావంతులుగా ఎదిగి ఈరోజు మండల విద్యాధికారిగా ఉన్నాను అంటే అందుకు సగము గ్రంథాలయాలే ఉపయోగము ఆ మిగతా సగం మనలో పట్టుదల ఉదాహరణ పట్టుదలే ఉంటే కాగలడు జన్మకు బ్రహ్మ అన్నట్టు మనం కూడా ఒక గోల్ టార్గెట్ తీసుకోవాలి అప్పుడు కష్టపడి చదివినప్పుడే మీరు కూడా పై స్థాయికి వెళ్ళడానికి అవకాశం ఉంటుంది అందుకే ప్రభుత్వం కూడా ప్రతి సంవత్సరం ఇటువంటి వేసవి సెలవుల్లో ఇలాంటి గ్రంథాలయాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ప్రవేశపెట్టింది. ఇక్కడ వచ్చిన ఉన్నత అధికారులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు తదుపరి విద్యాధికారి ఎం ఈ ఓ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధాని చేయడం జరిగినది సభా ముగింపు అనంతరం వచ్చిన పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.

## బాల్య వివాహాల వలన జరిగే అనర్ధాలపై కిశోర బాలికలు అవగాహన కలిగి ఉండాలి



**చింతపల్లి, జూన్ 6, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలు వలన జరిగే అనర్ధాలపై కిషోర బాలికలకు అవగాహన కల్పించడమే కిషోర వికాసం సమ్మర్ క్యాంపెయిన్ సదుద్దేశమని ఐసిడిఎస్ సిడిపిఓ జి వి రమణ (రమణి) అన్నారు. శుక్ర వారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కిశోర బాలికల సమ్మర్ క్యాంపెయిన్ లో భాగంగా ఆమె మాట్లాడారు. కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింద న్నారు. బాల్య వివాహాలపై కిశోర బాలికలు అవగాహన పెంచుకోవలసిన అవ సరం ఎంతైనా ఉందన్నారు. బాలికల పట్ల లింగ వివక్షత చూపించడం వంటి విధానాలు అవలంబించ రాదని సూచించారు. ప్రస్తుతం పాఠశాలల పున ప్రారంభ సమయం కావడంతో అంగన్వాడిల లోని ఫ్రీ స్కూల్ పిల్లలను పాఠశాలలలో చేర్చే కార్యక్రమం చేపట్టాలని అంగన్వాడీ లకు ఆమె పిలుపు నిచ్చారు. అనంతరం అంగన్వాడీలతో మానవ హారం నిర్వహించారు.ఈ కార్య క్రమంలో ఏ సి డి పి ఓ రామ లక్ష్మి, సూపర్వైజర్లు, అంగ న్వాడీ, ఆశా కార్యకర్తల తో పాటు వాసవ్య మహిళా మండలి సభ్యులు, గ్రామస్తు లు, మహిళలు, కిషోర్ బాలిక లు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా రాములు వారి బ్రహ్మోత్సవాలు



**విశాఖపట్నం, జూన్ 6, మేజర్‌న్యూస్:** వన్ టౌన్ లోని 500 సంవత్సరాల ఘన చరిత్ర ఉన్న కోదండ సీతారామ స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాముల వారి కళ్యాణాన్ని శు క్రవారం రాత్రి నిర్వహించారు. స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలను విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవస్థానం కు ఆనుకొని ఉన్న 400 గజాల స్థలంలో కళ్యాణమండపం నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా విష్ణు స్వరూపాలైన సాలిగ్రామ శిలలతో పొదగబడిన సీతారామ లక్ష్మణుల స్వామివార్లు ఈ ఆలయంలో కొలువు తీరడం ప్రత్యేకత అన్నారు. అలాగే ప్రపంచంలోని ఉన్న 108 రామ స్థూపాలు లో 8వ రామ స్థూపం ఈ ఆలయంలో ఉందన్నారు. ఎంతో విశిష్టత ఉన్న ఈ ఆలయంలో స్వామివారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు తన చేతుల మీద ఇవ్వడం తన పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు టిడిపి అధ్యక్షులు గోడి నరసింహ చారి, మాజీ కార్పొరేటర్ బోదులపాటి ఉమా, కూటమి నాయకులు మజ్జి త్రినాథ్, మంచిపల్లి సత్యనారాయణ, పెద్దపూడి బ్రహ్మాజీ, జెర్రిపోలు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు

## మరిడిమాంబ అమ్మవారి గుడి నిర్మాణానికి శ్రీకారం



**మునగపాక, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోతోటాడ పంచాయతీ లో మరిణి మాంబ అమ్మవారి దేవస్థానం నిర్మాణానికి శుక్రవారంభూమి పూజనిర్వహించారు, తోటాడ -గవర్ల అనకాపల్లి రెండు గ్రామాలకు చెందిన ఈ దేవాలయం నిర్మాణాన్ని రెండు గ్రామాల నాయకులు ప్రతిష్టాత్మకం గా తీసుకున్నారు.. ప్రజలందరి సహకారం తో వచ్చే సంవత్సరం జరిగే అమ్మ వారి పండుగ కల్లా ఈ దేవాలయం నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం తో పనులు మొదలు పెట్టడం జరిగింది.స్థానిక సర్పంచ్ దొడ్డి కోటేశ్వం రావు,ఎంపీటీసీ కాండ్రేగుల వెంకట లక్ష్మి,రిటైర్డ్ తహసీల్దార్ కాండ్రేగుల శివ, కూటమి నాయకులు దొడ్డి రమేష్,పోలమారశెట్టి మురళి,రాపెటి పరమేష్ పోలమారశెట్టి నాగేశ్వర రావు,ఆడారి ప్రసాద్, బుద్ధ రమేష్, ఆళ్ల అనిల్,ఆళ్ల వెంకటేష్,దాడి గంగాజీ,బొడ్డెడ బాబ్జి, పోలమారశెట్టి జగదీష్, అచియ్య నాయుడు,కాండ్రేగులనాగేశ్వరరావు. నాయుడు,బీజేపీ అప్పారావు, నాగ భూషణం,అప్పలరాజు,అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రంథాలయం దేవాలయం తో సమానం

**దుంబ్రిగుడ, జూన్ 6, మేజర్‌న్యూస్:** గ్రంథాలయం దేవాలయం తో సమానమని గ్రంథాలయం ద్వారా అనేక విషయాలు తెలుసుకోవచ్చని గ్రంథాలయ అధికారిని శెట్టి. సునీత అన్నారు. సమ్మర్ విజ్ఞాన తరగతులు శుక్రవారంతో ముగి సాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు,




చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం గ్రంథాలయ అధికారిని సునీత మాట్లాడుతూ గ్రంథాలయం ద్వారా అనేక ఉపయోగాలు ఉంటాయన్నారు. విశ్వంలో జరిగిన అనేక విషయాలు గ్రంథాలయం ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. గ్రంథాలయంలో అనేక పుస్తకాలు ఉంటాయని వాటి ద్వారా ప్రతి ఒక్కరు అనేక విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు. చదువు అనేది ఎంత ముఖ్యమో చదువుకున్న ప్రతి ఒక్కరికి గ్రంథాలయం కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ప్రతి విద్యార్థులు గ్రంథాలయంలో ఆశ్రయించి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను వినియోగించి విజ్ఞానం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జిఎం నియమించడం శుభ పరిణామం



**ఆమదాలవలస, జూన్ 6, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వ హయాంలో శరవేగంతో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. రైల్వే జోన్ కు తొలి జిఎం గా సందీప్ మధుర్ ను నియమించడం శుభ పరిణామం అన్నారు. ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. గత ఐదేళ్లపాటు వైసీపీ ప్రభుత్వం రైల్వే జోన్ ను నిర్లక్ష్యం చేయడం వల్ల పనులు ఆలస్యం కావడంతో, జోనుకు అవసరమైన 54 ఎకరాల భూములు నాటి ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి ఉత్తరాంధ్రకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఏపీలో కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకుంటోంది. కీలక నిర్ణయాలకు సిద్ధం అవుతోంది. ఇదే సమయంలో గతం కంటే భిన్నంగా కేంద్రంలో మూడో సారి ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తరువాత ఏపీకి అండగా నిలుస్తోంది. ఆర్థిక సాయంతో పాటుగా ప్రాజెక్టులను ఆమోదిస్తోంది. ఇప్పుడు తాజాగా విశాఖ కేంద్రంగా కీలక ఉత్తర్వులు జారి చేసింది. విశాఖ వాసుల చిరకాల కోరిక నెరవేరనుంది. ఇందుకు సంబంధించి బాధ్యతలు ఖరారు చేసారు.విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వేజోన్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జోన్‌కు తొలి జీఎంను నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఇక విభాగాల అధిపతులను నియమించడం సహా జోన్ కార్యకలాపాలు మొదలయ్యే తేదీని ప్రకటించాల్సి ఉంది. జోన్ కార్యకలాపాల ఆరంభ తేదీ ప్రకటనే కీలకంగా మారింది.రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రకు ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసినా ఇప్పటి వరకు జనరల్ మేనేజర్ పోస్టును భర్తీ చేయలేదు. విశాఖ రైల్వేజోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు 2019 ఫిబ్రవరిలో కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే జోన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం లభించింది.వాల్తేరు డివిజన్ స్థానంలో విశాఖపట్నం డివిజన్‌ను కొనసాగించేందుకు ఆమోదం తెలిపారు. దీనికోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన వెళ్ళినప్పుడు ప్రధానమంత్రి , రైల్వే శాఖ మంత్రి తో చర్చలు జరిపి రైల్వే జోన్ నిర్మాణం శరవేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నారన్నారు.

## దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు ముమ్మర చర్యలు



**శ్రీకాకుళం, జూన్ 6, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర చిరకాల కోరిక దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ముమ్మరం చేసిందని, అందులో భాగంగా జిఎం గా సందీప్ మాధురిని నియమించారని, శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. ఈ నియామకంతో పనులు పరిపాలన వ్యవస్థ వేగవంతమవుతుందని, రైల్వే జోన్ ఏర్పాటుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశేష కృషి చేశారని, కూటమి ప్రభుత్వంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల ఉత్తరాంధ్ర తీవ్ర నష్టం కలిగిందని, రైల్వే జోన్ కి కావలసిన 54 ఎకరాలు భూమిని కూడా సే కరించుకోలేకపోయారని, రైల్వే జోన్ ఏర్పడితే పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ఏకకాలంలో జరుగుతాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, రైల్వే జోన్ కోసం అనేకసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రం దృష్టికి తీసుకువచ్చారని, అందువల్లే సాధ్యమైందని తెలిపారు. 149 కొట్లతో ప్రధాన కార్యాలయం నిర్మాణం జరుగుతుందని, 12 నెలల కాలంలో75 వేలకోట్ల నేషనల్ హైవే పనులు,72 వేలకోట్లతో రైల్వే ప్రాజెక్ట్ పనులు కేంద్రం నుంచి రాష్ట్రానికి తీసుకువచ్చారని ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశేష కృషి అని తెలిపారు. విశాఖ రైల్వే జోన్ కు త్వరలో గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదలవుతుందని అన్నారు.

## నేలకొరిగిన అమ్మవారి వృక్షం..



**జలుమూరు, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని దొంపాక గ్రామానికి కొలువైన అమ్మవారి వృక్షము కొన్ని సంవత్సరాలుగా మొక్కులు తీర్చుకునేవారు భక్తులు. సాయంత్రం విపరీతమైన గాలి వానతో వెళ్ళతో వృక్షాన్ని రోడ్డుపై అడ్డముగా నిట్టేసింది. శుక్రవారం ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలిగినది, సాయంత్రం 6 గంటల వరకు క్లియర్ చేయలేదు. అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని వాహన శోధకులు తెలిపారు.

## ఘనంగా వరాహ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



**జలుమూరు, జూన్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీముఖలింగం లో వెలసియున్న వరాహ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవమును జ్యేష్ట శుద్ధ ఏకాదశి శుక్రవారం ఘనముగా జరిగినట్లు ఈవో ప్రభాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమమును పురోహితులు బంకుపల్లి వెంకట నాగభూషణరావు, జనార్దన్ రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదిమంది దంపతులు కంకణం కట్టుకున్నారు. అదేవిధంగా రాత్రి 7:30 నిమిషములకు శ్రీముఖ లింగేశ్వర కళ్యాణము అంగరంగ వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభాకర్ రావు, సర్పంచ్ తమన్నా గారి సతీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, భక్తులు పాల్గొన్నారు.

## కేజీవీబీల్లో గెస్ట్ ప్రాతిపదికన ఇనస్ట్రక్టర్, వార్డెన్ ఉద్యోగాలు

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 6, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల లో 2025-2026 విద్యాసంవత్సరము నుండి టైప్ 4 కేజీబివి బాలికల హాస్టల్స్ ప్రారంభించుటకు గెస్ట్ ప్రాతిపదికన పార్ట్ టైమ్ ఇనస్ట్రక్టర్, వార్డెన్ పోస్టులకు అర్హత గల అభ్యర్థులను నింపుటకు ధరఖాస్తులను కోరుతున్నట్లు సమగ్ర శిక్ష, అదనపు పథక సమన్వయకర్త ఆర్. జయప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నాతవరం మండలం జెడ్.పి.హెచ్.ఎస్. డి. ఎర్రవరం, జెడ్.పి.హెచ్.ఎస్. కె. కోటపాడు, ఎస్. రాయవరం మండలం జెడ్.పి.హెచ్.ఎస్. దార్లపూడి, జెడ్.పి.హెచ్.ఎస్. రాంబిల్లి, జెడ్.పి.హెచ్.ఎస్. వి. మాడుగుల, జి.హెచ్.ఎస్. సబ్బవరం పాఠశాలలో ఒక్కొక్కటి చొప్పున గల పార్ట్ టైమ్ ఇనస్ట్రక్టర్, వార్డెన్ పోస్టులకు అర్హత గల అభ్యర్ధులనుండి ధరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. :23.09.2024 నోటిఫికేషన్ ప్రకారము ధరఖాస్తు చేసుకొని రెగ్యులర్ ప్రాతిపదికన సెలక్ట్ కాబడని అభ్యర్థులు కూడా వారి అంగీకారము తెలుపుతూ అదనపు పథక సమన్వయకర్త, సమగ్ర శిక్ష, అనకాపల్లి కార్యాలయ పనిదినములలో జూన్ 10వ తేదీ లోపుగా ధరఖాస్తు సమర్పించవలసినదిగా కోరడమైనదన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు వెంటనే ఉత్తర్వులు నెలకు పది వేల రూపాయలు (రూ.10,000/-) గౌరవ వేతనము ఇవ్వబడునని తెలిపారు.ఈ పోస్టులకు విద్యార్హతలు పార్ట్ టైమ్ టీచర్ కు గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీ బి.ఎస్.సి మాథ్స్, మరియు యుజిసి గుర్తింపు యూనివర్సిటీ బి. ఈడి/ఎం. ఏ. ఎడ్యుకేషన్, ఎన్. సి. టి 2 పొందియుండాలని తెలిపారు. వార్డెన్ పోస్టులకు గుర్తింపుపొందిన యూనివర్శిటీ నుండి బ్యాచిలర్ డిగ్రీ, బి. ఈడి / ఎం ఎ ఎడ్యుకేషన్ కలిగి ఉండి, తేది.01.07.2025 నాటికి ఒ.సి. అభ్యర్థులకు 42 సంవత్సరాలు, ఎస్.సి., ఎస్.టి., ఒబిసి, ఇబిసిలకు 47, విభిన్న ప్రతిభావంతులకు 52 వయస్సు గల అభ్యర్థులు ధరఖాస్తుచేసుకోవచ్చునని ఆయన తెలియజేసారు.

## సోలిపి సందర్శించిన బీజేపీ జిల్లా రథ సారధి







**కొత్తూరు, జూన్ 6, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం హిరమండలం సోలిపి వంశధార నిర్వాసిత గ్రామాన్ని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ముఖ్యంగా గిరిజనులు సమస్యలు తెలుసుకోడానికిమారుమూల ప్రాంతమైన సోలిపి గిరిజన గ్రామం సందర్శించినట్లు సిరిపురం తెలియ జేశారు. గ్రామంలో పరిష్కారం కానీ పలు సమస్యలు గ్రామస్తులు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సోలిపి గ్రామం మర్రిగూడ పంచాయతీ లో విలీనం చేయాలని సిరిపురం తో గ్రామస్తులు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తానని, ఆయన అన్నారు.ఈ పర్యటన లో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు రెళ్ల ఢిల్లేశ్వరరావు,రవి వర్మ , పసుకు సూర్యనారాయణ ,బడియాల బాబురావు, పడాల షణ్ముఖరావు ,దారపు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. మారుమూల గ్రామమైన సోలిపి ని సందర్శించడం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## పరిహారం కోసం పడిగాపులు

**- పరిహారం చెల్లించకుండానే పనులు చేసే ప్రయత్నం**

**- పట్టించుకోని అధికార యంత్రాంగ్గం**



**సంతబొమ్మాళి, జూన్ 6, మేజర్‌న్యూస్:** పోర్టు రోడ్డు కోసం ఇంటి స్థలాలు పోగొట్టుకోనున్న బాధితులు పరిహారం కోసం మూడేళ్లుగా ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు దారి నిర్మాణానికి నౌపడ మూడు రోడ్లు జంక్షన్ వద్ద బాదితులు చిక్కాల శ్రీకాంత్, సాహుకారి అప్పలరాజు, మహంతి సుధా, నడిమింటి బాబురావు, మహంతి సోమేశ్వరరావు, మహంతి నాగభూషణ్ ల ఇళ్ల స్థలాల భూ సేకరణ చేస్తున్నట్లు అధికారులు సంతకాలు తీసుకున్నారని ఏళ్లు గడుస్తున్నా పరిహారం మాత్రం ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సబ్ కలెక్టర్ లు, రెవెన్యూ అధికారులు పలుమార్లు వచ్చి కొలతలు తీసుకున్నారే తప్ప పరిహారం మాత్రం ఇవ్వలేదని బాధితులు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించిన అధికారులు తమకు మాత్రం పరిహారం అందించడంలో అధికారులు చొరవ చూపడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పోర్టు పనులకు సంబంధించిన మిషనరీ తమ ఇళ్ల స్థలాలలో జంగల్ క్లియరెన్స్ చేయగా తాము అడ్డుకున్నామని పరిహారం చెల్లించాకే పనులు ప్రారంభించాలని తెలిపామని బాధితులు అన్నారు. గతంలో పలుమార్లు అధికారులకు పరిహారం కోసం వేడుకున్నామని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రతిఫలం లేదన్నారు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు బాధితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## సిహెచ్ న్ అగ్రహారం సమస్యలు తీరుస్తా: ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 6, మేజర్‌న్యూస్:** చింత నిప్పుల అగ్రహారాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా అనకాపల్లి మండలం అగ్రహారం లో మాజీ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మొక్కలు నాటే కార్యక్రమం ను నిర్వహించారు. అనంతరం పశువుల నీటి తొట్టెల ప్రారంభం తో పాటు కోనేరు అభివృద్ధి పై అమృత్ సరోవర్ పథకంలో పెట్టి ప్రజలకు సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ నిర్మించడం కొరకు పర్యవేక్షణ చేశారు. గ్రామం లో మరిడిమాంబ గుడి నుండి గొల్లపేట హైవే వరకు మట్టి రోడ్డుని పరిశీలించడం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు పై గ్రామస్తులతో చర్చించి పరిష్కారాలు తెలియజేశారు. భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని ఈ గ్రామాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దే ప్రక్రియనీ గ్రామస్తులకి తెలియజేశారు. చింత నిప్పుల అగ్రహారం గ్రామ ప్రజలందరూ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ నాగ జగదీష్ , తుమ్మపాల ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు , తెలుగుదేశం మండల్ పార్టీ అధ్యక్షులు కర్రి బాబి , రూరల్ సిఐ ఎస్ఐ , పంచాయతీరాజ్ సిబ్బంది, ఎనర్జీ ఎస్ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, అనకాపల్లి మండలం కూటమి నాయకులు, చింత నిప్పుల అగ్రహారం కూటమి నాయకులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, ఉపాధి హామీ శ్రామికులు, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిడ్డి ఈశ్వరి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పాలు పంచిన తోట దొరబాబు



**కొయ్యూరు, జూన్ 6, మేజర్‌న్యూస్:** రాజేంద్రపాలెం గ్రామంలో పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా రాజేంద్ర పాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పళ్ల తోట దొరబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ఇవ్వాలని పాడేరు నియోజకవర్గ ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బుదరాళ్ల పండు,బూత్ ఇంచార్జి పాడి వెంకటేష్,బూత్ ఇంచార్జి,గేదెల భాస్కరరావు పాల్గొన్నారు.

## మండల టిడిపి పార్టీ అధ్యక్షురాలుగా రాజాన శ్రీవాణి



**రావికమతం, జూన్ 6, మేజర్‌న్యూస్:** రావికమతం మండల టిడిపి అధ్యక్షురాలుగా శ్రీమతి రాజాన శ్రీవాణిని నియమిస్తూ చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు శుక్రవారం రాత్రి పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండలంలో టి అర్జాపురం గ్రామానికి చెందిన శ్రీవాణి 2014 నుంచి 2019 వరకు రావికమతం మండలం జడ్పిటిసి సభ్యురాలుగా పనిచేశారు.. నిన్నటి వరకు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అయిన రాజాన కొండనాయుడుకు భార్య శ్రీవాణి. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నియమకానికి మండలంలో గర్నికం గ్రామ తిరుమల కళ్యాణమండపం లో చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు మండలంలో అన్ని గ్రామాల క్రియాశీలక సభ్యులు తో పార్టీ అధ్యక్షుడు నియమకానికి అభిప్రాయ సేకరణ నిర్వహించారు . ఈ మేరకు శ్రీవాణి ని నియమించారు. ఈమె నియామకం పట్ల కార్యకర్తలు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## 70 శాతం ఉద్యోగాలు చిన్నపరిశ్రమలే కల్పిస్తున్నాయి




**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 6, మేజర్‌న్యూస్:** పారిశ్రామిక రంగంలో చిన్నపరిశ్రమలే 70 శాతం ఉద్యోగాలు కల్పిస్తున్నాయని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం సాయంత్రం కోడూరు వద్ద ఏర్పాటు చేసిన ఎమ్.ఎస్.ఎమ్.ఇ. పార్కును జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తో కలిసి శాసనసభ్యులు కొణతాల ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా 79.42 లక్షల రూపాయలు ఉపాధి హామీ పథకం నిధులతో కోడూరు నుండి పీతపాలెం వరకు నిర్మించిన రెండుకిలోమీటర్ల పొడవైన తారు రోడ్డును జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ప్రారంభించారు. ఎమ్.ఎస్.ఎమ్.ఇ. పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక ఎమ్.ఎస్.ఎమ్.ఇ. ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా కోడూరు వద్ద ఎమ్.ఎస్.ఎమ్.ఇ. పారిశ్రామిక పార్కు ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ఈ పార్కును 59.47 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని, 250 ప్లాట్స్ అందుబాటులో ఉండగా, ఇప్పటివరకు 171 మందికి పరిశ్రమల ఏర్పాటుకు ప్లాట్స్ కేటాయించడం జరిగిందని, వెంటనే పరిశ్రమల పనులు మొదలు పెట్టాలని తెలిపారు. పరిశ్రమలలో స్థానికులకు ఉపాధికల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కోడూరు పరిసర గ్రామాల యువతకు ఉపాధికల్పన కల్పించాలన్నారు. ఉపాధి కల్పన చిన్నతరహా పరిశ్రమలు ముందున్నాయని, పారిశ్రామిక రంగంలో 70 శాతం ఉద్యోగాలు చిన్న పరిశ్రమలే కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో లక్షలాది కోట్ల రూపాయలతో ఉక్కు పరిశ్రమ, గ్రీన్ హైడ్రోజన్, డ్రగ్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అచ్యుతాపురంలో ఏర్పాటుచేసిన బ్రాండిక్స్ పరిశ్రమ సుమారు 20వేల మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎమ్.ఎస్.ఎమ్.ఇ.పార్కుకు అవసరమైన అప్రోచ్ రోడ్డు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాదుకు ధీటుగా విశాఖపట్నం ప్రాంతాన్ని ఆర్థిక రాజధానిగా రూపొందించుటకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ అనకాపల్లి కేంద్రంలో తొలి ఎమ్.ఎస్.ఎమ్.ఇ. పార్కు కోడూరులో ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక పార్కులో స్థలాలు పొందిన వారు వెంటనే యూనిట్లు స్థాపన మొదలు పెట్టాలని, ఆరు నెలలలో యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించాలని తెలిపారు. పార్కులో యూనిట్ల స్థాపనకు 171 మందికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చిన్న పరిశ్రమల ద్వారానే ఎక్కువ మందికి ఉపాధి కల్పించుటకు అవకాశం ఉందన్నారు. పార్కు చుట్టుప్రక్కల గల గ్రామాలలో ప్రతి కుటుంబం నుండి ఒకరికి ఉపాధికల్పించేస్థాయికి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, ఎపిఐఐసి జోనల్ మేనేజరు ఎస్. నరశిం హరావు, డిప్యూటీ జోనల్ మేనేజరు సూర్యనారాయణ, పరిశ్రమల జనరల్ మేనేజరు జి.నాగరాజారావు, తహశీల్దారు బి.విజయకుమార్, ఇండస్ట్రియల్ పార్కులో స్థలాలు పొందిన లబ్ధిదారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన- వక్తృత్వ పోటీలు




**అరకులోయ, జూన్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు శుక్రవారం నిర్వహించారు. యోగంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్ ఆదేశాల మేరకు విద్యార్థినీ, విద్యార్థుల మధ్య పోటీలు ఏర్పాటు చేశారు.జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈపోటీల్లో కళాశాలలో చదువుతున్న 22 మంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.ప్రపంచ యోగ దినోత్సవం అండ్ యోగ ప్రాముఖ్యత, ఆర్థిక జీవన శైలిలో యోగా ఆవశ్యకత అనే అంశాలపై పోటీలు జరిగాయి.ఈ పోటీలను కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ పి.నాగబాబు,వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి.లచ్చన్న,ఎస్. సోంబాబు,ఎస్ సురేష్, బోధనేతర సిబ్బంది ఎస్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆపద నుండి కాపాడే శక్తి యాప్




**కోటబొమ్మాళి, జూన్ 6, మేజర్‌న్యూస్:** మహిళ రక్షణకోసమే ప్రభుత్వం శక్తి యాప్‌ను తీసుకువచ్చిందని, మహిళలు, చిన్నారులు ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు ఈ శక్తి యాప్‌ద్వారా కాల్ లేక మెసేజ్ చేస్తే వెంటనే మీకు శక్తి టీం వచ్చి ఆపదనుంచి కాపాడుతుందని టెక్కలి సబ్‌డివిజన్ శక్తి టీంఏం ఎస్ఐ ఎం.రవి తెలిపారు. ఆయన తన బృందంతో కలిసి స్థానిక స్టేట్‌బ్యాంకులో శక్తి యాప్ గూర్చి మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తన ఫోన్‌లలో శక్తి యాప్ ను అప్‌లోడు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేక యాప్‌లతోపాటు , ఫోన్‌నెంబర్‌లను అందుబాటులో ఉంచారని ఆపదలో ఉన్నప్పుడు వాటికి కాల్ చేస్తే వెంటనే మీరు ఉన్న స్థలం గుర్తించి మీరు రక్షణ కల్పిస్తారని ఈ సందర్భంగా మహిళలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తిటీం సిబ్బంది ఎం. గిరిధర్, కె. నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## అధికారులు నిర్ణయాలతో రోడ్డున పడ్డ చిరు వ్యాపారులు

### జడ్ పి టీ సీ సభ్యుడు బాలయ్య




**చింతపల్లి, జూన్ 6, మేజర్‌న్యూస్:** రహదారి విస్తరణ పనుల పేరిట అధికారులు తీసుకున్న నిర్ణయాల కారణంగా చిరు వ్యాపారాలు చేసుకుని జీవిస్తున్న ప్రజలంతా నేడు రోడ్డున పడ్డారని, వారిని ఆదుకో వలసిన కూటమి ప్రభుత్వం ఉదా సీనంగా వ్యవహరిస్తుందని జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. గడచిన వారం రోజులుగా చింతపల్లి గ్రామంలో చోటు చేసు కున్న పరిణామాలను పరిశీలించిన ఆయన స్పందించారు. జీవనోపాధికై చిరు వ్యాపారాలు నిర్వహించు కుంటూ ప్రస్తుతం అధికారుల నిర్ణయాల కారణంగా జీవనోపాధి కోల్పోయిన వ్యాపార స్తులతో కలిసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బ్రిటీష్ కాలం నుంచి తర తరాలుగా పొట్టకూటి కోసం చిరు వ్యాపారాలు నిర్వ హించుకుంటున్న నేపథ్యంలో రహదారి విస్తరణ పేరిట నేడు కనీసం చిరు వ్యాపారాలు నిర్వ హించుకునే పరిస్థితి లేకుండా చేయ డం కూటమి ప్రభుత్వానికి, అధి కారులకు తగునా అని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యల వలన ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధిం పు ప్రజలకు అర్థమవు తుందన్నా రు. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారులు తొందరపాటు నిర్ణయా లు తీసుకోవడం తగదన్నారు. రహ దారి విస్తరణ పనులకు అంద రూ సహకరిస్తున్నారని, కానీ అధికారుల తొందరపాటు చర్యల వలన చిరు వ్యాపారులు వ్యాపార పరంగానే కాకుండా ఆర్థికంగాను నష్టపో యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది నిరుపేదలైన గిరిజనులు జీవో నెంబర్ 3 రద్దు కావడం వలన ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారని, అటువంటి వారంతా చిన్న చిన్న ఉపాధి అవకాశాలు కల్పించుకుంటే ఈ అధికారులు బడ్డీలను ధ్వంసం చేసి వారిని ఆర్థికంగా కోలుకోలేని విధంగా మార్చారని ఆయన ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడడంతో పాటు జీవనోపాధి కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటా యించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూరు బాబు, మాజీ వైస్ ఎంపీపీ కృష్ణా రావు, గ్రామస్తులు దురియ హేమంత్ కుమార్, పసుపు లేటి వినాయక రావు, సాగిన గంగన్న పడాల్, జల్లి సుధాకర్, వేములపూడి పరమేశ్వరరావు, వసుపరి హంసరా జు,అధికసంఖ్యలో జీవనోపాధి కో ల్పోయిన బాధితులు పాల్గొన్నారు.